IRS PUBLICATIONS
irspublications12@gmail.com

Truth of News

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్ : మహ్మద్ షఫీ అహ్మద్

IRS PUBLICATIONS
irspublications12@gmail.com

ఆదివారం, 14 ఆగస్టు 2024 | విజయవాడ | సంపుటి 1 | సంచిక 66 | పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi




## అదానీ-సెబీ బంధం దేశంలోనే
# అతిపెద్ద కుంభకోణం

### హిండెన్‌బర్గ్ ఆరోపణలతో బట్టబయలు

### సెబీ చీఫ్ తొలగింపు డిమాండ్‌తో 22న దేశవ్యాప్త ఆందోళన

### నిరసలకు కాంగ్రెస్ పార్టీ పిలుపు

న్యూఢిల్లీ,ఆగస్ట్13: అదానీ-హిండెన్‌బర్గ్ వివాదం వేడెక్కుతోంది. హిండెన్‌బర్గ్ ఆరోపణల నేపథ్యంలో సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా సెబి చీఫ్ మాధబి పూరి బచ్‌ను తొలగించాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 22న దేశవ్యాప్త నిరసనలకు కాంగ్రెస్ పార్టీ పిలుపునిచ్చింది. ఇందులో భాగంగా ఆయా రాష్ట్రాల్లోని ఎన్‌ఫోర్స్‌మెంట్ కార్యాలయాల వద్ద నిరసలకు దిగాలని నిర్ణయించింది. అదానీ గ్రూప్ కంపెనీలపై వచ్చిన ఆరోపణలకు సంబంధించి సంయుక్త పార్లమెంటరీ కమిటీ ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. మంగళవారంనాడిక్కడ జరిగిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఈ విషయాన్ని వెల్లడించారు. 'కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే నాయకత్వంలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శులు, ఇన్‌చార్జులు, పీసీసీ అధ్యక్షులతో

మిగతా 2లో..

## అసైన్డ్ భూముల రిజిస్ట్రేషన్లపై 3 నెలల నిషేధం

### గతంలో అక్రమంగా భూములను కొట్టేసిన వైసిపి నేతలు

### రెవిన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ వెల్లడి

అమరావతి,ఆగస్ట్13: ఒరిజనల్ అసైనీలకు లబ్ధి చేకూర్చేందుకే ఫ్రీ హోల్డ్ చేసిన అసైన్డ్ భూముల రిజిస్ట్రేషన్లను మూడు నెలల పాటు నిలిపివేసినట్లు రెవిన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో వైసీపీ నేతలు కుట్ర పూరితంగా ఎస్సీ, ఎస్టీల

మిగతా 2లో..



## ఎపిలో మెడికల్ కాలేజీల్లో ఈడబ్ల్యూఎస్ కోటా

### సీట్ల కేటాయింపు జీవోను నిలిపివేసిన హైకోర్టు

అమరావతి,ఆగస్ట్13: ఓవైపు తెలంగాణలో మెడికల్ కాలేజీల్లో ఎంబీబీఎస్, బీడీఎస్ కోర్సుల్లో ప్రవేశాలపై వివాదం నెలకొంది. స్థానికత తేల్చాలని, తమకు అన్యాయం జరుగుతోందని హైకోర్టును ఆశ్రయించారు. తెలంగాణ ప్రభుత్వం తెచ్చిన కొత్త జీవోతో స్థానికతపై వివాదం ముదురుతోంది. ఈ క్రమంలో

మిగతా 2లో..

## విద్యాశాఖలో సమూల మార్పులు
# జరగాలి

### పాఠశాల విద్యపై ప్రభుత్వం రూ.32వేల కోట్లు ఖర్చు

### క్షేత్రస్థాయిలో దీనికి తగ్గ ఫలితాలు కనిపించాలి

### విద్యాశాఖ, నైపుణ్య గణన అంశాలపై సిఎం చంద్రబాబు సమీక్ష

అమరావతి,ఆగస్ట్13: విద్యాశాఖలో సమూల మార్పులు జరగాలని, ఉత్తమ విలువలతో కూడిన నాణ్యమైన విద్యను అందించటమే లక్ష్యంగా పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. పాఠశాల విద్యపై ప్రభుత్వం రూ.32వేల కోట్లు ఖర్చు చేస్తోందని క్షేత్ర స్థాయిలో దీనికి తగ్గ ఫలితాలు కనిపించాలని సీఎం స్పష్టం చేశారు. విద్యాశాఖ, నైపుణ్య గణన అంశాలపై ముఖ్యమంత్రి సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని సిలబస్‌లో మార్పులు చేయాలని సూచించారు. ఇందుకోసం విద్యా రంగ నిపుణులు, మేధావులు, ఆయా రంగాల ప్రముఖులతో చర్చించి నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. వచ్చే 10-20 ఏళ్లకు ఎలాంటి పాఠ్యాంశాలు అవసరమన్న అంశాన్ని గుర్తించి బోధిస్తే మంచి ఫలితాలు ఉంటాయని సీఎం అన్నారు. ప్రచార ఆర్భాటం కాకుండా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి పెట్టాలన్నారు. బడి ఈడు పిల్లలు బయట ఉండడానికి వీల్లేదని, ఈ విషయంలో కఠినంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ప్రైవేటు విద్యాసంస్థలతో ప్రభుత్వ పాఠశాలలు పోటీ పడాలని, ఆ దిశగా ప్రణాళికలు సిద్ధం చేసు



కోవాలన్నారు. మరో వైపు విద్యాశాఖలో తీసుకువచ్చిన నూతన విధానాలు, సంస్కరణలపై ఆశాఖ మంత్రి నారా లోకేశ్ సీఎంకు వివరించారు. ఒక తరగతికి ఒక టీచర్ అనే విధానం అమలు చేస్తున్నామని తెలిపారు. ఉపాధ్యాయులపై అనవసరపు ఒత్తిడి లేకుండా యాప్‌ల భారాన్ని కూడా తగ్గించామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న నైపుణ్య గణన కార్యక్రమంపై అధికారులు ముఖ్యమంత్రికి ప్రజంటేషన్ ఇచ్చారు. నైపుణ్య గణన కోసం రూపొందించిన విధివిధానాల్ని వివరించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 3.54 కోట్ల మంది పనిచేసే వయసు ఉన్న ప్రజలు ఉన్నారని.. వారి నైపుణ్యాలను గణన చేయాల్సి ఉందని తెలిపారు. దీని కోసం 48 వేల మంది ఎన్యుమరేటర్లు అవసరమని స్కిల్ సెన్సెస్ కోసం 8 నెలల సమయం పడుతుందని తెలిపారు. కేవలం సర్వే చేసేందుకే 55-70 రోజుల సమయం పట్టే అవకాశముందని అధికారులు సీఎంకు వివరించారు. ప్రాథమిక నైపుణ్యం, వ్యక్తిగతంగా సాధించిన నైపుణ్యాలతో పాటు ఏఏ అంశాల్లో నిపుణత ఉందన్న అంశాలను కూడా గుర్తించాలని సీఎం సూచించారు. ఇంటింటి సర్వే, మీ సేవా కేంద్రాలు, విద్యా సంస్థలు, మొబైల్ యాప్‌ల ద్వారా స్కిల్ సెన్సెస్ నిర్వహించే అవకాశముందని అధికారులు ప్రతిపాదించారు. ఇప్పటికే ఉన్న నిపుణ అనే పోర్టల్ ద్వారా కూడా నైపుణ్య గణన కార్యక్రమాన్ని చేపట్టవచ్చని అధికారులు వివరించారు. పారిశ్రామిక రంగ ప్రతినిధులతో కూడా సంప్రదించి నైపుణ్య గణన కార్యక్రమాన్ని చేపట్టాలని సీఎం సూచించారు. మరికొంత కసరత్తు తరువాత నైపుణ్య గణన కార్యక్రమాన్ని క్షేత్ర స్థాయిలో చేపట్టాల్సిందిగా సీఎం ఆదేశాలు జారీ చేశారు.

## తుంగభద్ర కొత్త గేటు
# అమర్చే ప్రక్రియ

### ఇంజనీరింగ్ సాహసంగా నిపుణుల వెల్లడి

### డ్యామ్‌ను పరిశీలించిన మంత్రులు

బళ్లారి,ఆగస్ట్13: కర్ణాటకలోని తుంగభద్ర డ్యామ్‌లో కొట్టుకుపోయిన గేటు స్థానంలో తాత్కాలిక గేటు అమర్చేందుకు చర్యలు చేపట్టారు. ఇది ఇంజినీరింగ్ సాహసమేనని నిపుణులు చెబుతున్నారు. 19 నంబర్ గేటు స్థానంలో 60 అడుగుల వెడల్పు, 20 అడుగుల ఎత్తు ఉన్న భారీ గేటును అమర్చనున్నారు. ఒకవైపు నీరు వెళు ్తుండగానే దీన్ని ఏర్పాటు

మిగతా 2లో..



## విశాఖ స్థానిక ఎమ్మెల్సీ
# పోటీకి దూరం



### కూటమి నేతలతో చంద్రబాబు టెలి కాన్ఫరెన్స్

### బాబు నిర్ణయాన్ని స్వాగతించిన జనసేన, బిజెపి

### ఎమ్మెల్సీ ఎన్నికకు ముగిసిన నామినేషన్లు

### బొత్సతో తలపడనున్న స్వతంత్ర అభ్యర్థి

అమరావతి,ఆగస్ట్13: విశాఖపట్నం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికకు టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి దూరంగా ఉండనుంది. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్ణయంతో పోటీకి దూరంగా కూటమి నేతలు ఉండనున్నారు. మంగళవారం నాడు టెలికాన్ఫరెన్స్‌లో తన అభిప్రాయాన్ని కూటమి నేతలకు

మిగతా 2లో..

## విజయవాడలో పంద్రాగస్ట్ వేడుకలు

### స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల రిహార్సల్స్

### ఫుల్ డ్రెస్ సన్నద్ధతను పరిశీలించిన అధికారులు

విజయవాడ,ఆగస్ట్13: విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఈనెల 15న రాష్ట్రస్థాయి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరగనున్న నేపథ్యంలో ఉన్నతాధికారుల సమక్షంలో మంగళవారం నిర్వహించిన ఫుల్ డ్రెస్ రిహార్సల్స్ విజయవంతమయ్యాయి. రాష్ట్ర డీజీపీ సీహెచ్ ద్వారకా తిరుమలరావు, ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ (పొలిటికల్) ఎస్.సురేష్ కుమార్.. ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.సృజన, ఏపీఎస్‌పీ డీఐజీ బి.రాజకుమారి, ఎన్‌టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్‌వీ రాజశేఖరబాబు, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్‌ఎం ధ్యానచంద్ర, విజయవాడ ఆర్‌డీవో బీహెచ్ భవానీ శంకర్ తదితరులతో కలిసి రిహార్సల్స్‌ను పరిశీలించి

మిగతా 2లో..

## యూనివర్సిటీల్లో ఉన్నత విద్యలో మెరుగైన విద్య

### సహాయ, సహకారాలు అందిస్తామన్న సింగపూర్ యూనివర్సిటీ

అమరావతి,ఆగస్ట్13: ఆంధ్రప్రదేశ్ యూనివర్సిటీల్లో ఉన్నత విద్యలో మెరుగైన విద్య, ర్యాంకింగ్స్, సంస్కరణల అమలుకు సహాయ, సహకారాలు అందిస్తామని నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ సింగపూర్ ప్రొఫెసర్ ఎం.వి.ఆర్.చౌదరి స్పష్టం చేశారు. ఏపీలో ఉన్నత విద్యారంగంలో సంస్కరణలకు తప్పకుండా తోర్పాటు అందిస్తామని విద్యా, ఐటీ శాఖ మంత్రి లోకేశ్‌కు ఆయన హామీ ఇచ్చారు. సోమవారం రోజున నేషనల్ ఇనిస్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్ 2024లో ఏపీకి చెందిన 31 యూనివర్సిటీలు చోటు సంపాదించాయి. అయితే వీటిలో మరింత మెరుగైన విద్య అందించేందుకు ఎం.వి.ఆర్. చౌదరితో మంత్రి లోకేశ్ భేటీ

మిగతా 2లో..

## అగ్రిగోల్డ్ భూముల విషయంలో
# అవకతవకలు

### సీఐడీ అటాచ్‌మెంట్‌లో అగ్రిగోల్డ్ ఆస్తులు

### ఏసీబీ అడిషినల్ ఎస్పీ సౌమ్యలత వెల్లడి

### జోగి రమేశ్ కుమారుడు జోగి రాజీవ్ తదితరుల అరెస్ట్

### అగ్రిగోల్డ్ యాజమాన్యం ఫిర్యాదుతో కదిలిని ఎసిబి




అమరావతి,ఆగస్ట్13: అగ్రిగోల్డ్ భూముల విషయంలో అవకతవకలు జరిగాయని ఏసీబీ అడిషినల్ ఎస్పీ సౌమ్యలత తెలిపారు. ఈ కేసులో జోగి రాజీవ్, మండల సర్వేయర్ రమేష్‌లను అరెస్టు చేశామని తెలిపారు. అగ్రిగోల్డ్ ఆస్తులు సీఐడీ అటాచ్‌మెంట్‌లో ఉన్నాయని, ఆ భూముల సర్వే నెంబర్‌ను మార్చారన్నారు. సీఐడీ అధికారుల నివేదికను కూడా తెప్పిస్తున్నట్టు వెల్లడించారు. పీసీ యాక్ట్ కింద కేసులు నమోదు చేశామని,

మిగతా 2లో..

## తెలంగాణ ఉద్యోగుల రిలీవ్

అమరావతి,ఆగస్ట్13: తెలంగాణ స్థానికత ఉన్న ఉద్యోగులను రిలీవ్ చేస్తూ ఏపీ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. విభజన సమయంలో కేటాయించిన 122 మంది నాన్‌గెజిటెడ్ ఉద్యోగులను స్వరాష్ట్రానికి పంపాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. తెలంగాణ అభ్యర్థనపై సానుకూలంగా స్పందించిన ఏపీ ప్రభుత్వం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. రిలీవ్ అయ్యే వారు తమ కేడర్ చివరి ర్యాంక్‌లోనే విధుల్లో చేరతారని వెల్లడించింది.

## వక్ఫ్ జెపిసికి చైర్మన్‌గా జగదంబికాపాల్

### స్పీకర్ ఓం బిర్లా ప్రకటన విడుదల

న్యూఢిల్లీ,ఆగస్ట్13: పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వక్ఫ్ సవరణ బిల్లు-2024 పై అధ్యయనానికి సంయుక్త పార్లమెంటరీ కమిటీని కేంద్రం ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. మొత్తం 31 మంది సభ్యులతో ఈ కమిటీ ఏర్పాటైంది. తాజాగా ఈ కమిటీకి చైర్మన్‌గా బీజేపీ ఎంపీ జగదాంబికా పాల్ ను లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా నియమించారు. ఈ మేరకు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. వక్ఫ్ (సవరణ) బిల్లు 2024ను కేంద్రం గురువారం పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టిన విషయం తెలిసిందే. వక్ఫ్ ఆస్తులను

మిగతా 2లో..

## అమెరికాలో భారత నూతన రాయబారిగా వినయ్ మోహన్ క్వాత్రా

న్యూఢిల్లీ,ఆగస్ట్13: అమెరికాలో భారత నూతన రాయబారిగా వినయ్ మోహన్ క్వాత్రా మంగళవారం బాధ్యతలను స్వీకరించారు. ప్రస్తుతం ఆయన భారత విదేశాంగ శాఖ కార్యదర్శిగా ఉన్నారు. ఈ ఏడాది ప్రారంభంలో పదవీవిరమణ చేసిన తరణ్‌జీత్ సింగ్ సంధు స్థానంలో వినయ్ మోహన్ బాధ్యతలు చేపట్టనున్నారు. తరణ్‌జీత్ సింగ్ సంధు అమెరికా రాయబారిగా

మిగతా 2లో..



## డిప్యూటీ సీఎంకు పసుపులేటి సన్మానం

తిరుపతి సూర్య వాస్తవం ప్రతినిధి

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కు ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ సత్కరించారు. శ్రీహరికోట షార్ లో జాతీయ అంతరిక్ష దినోత్సవంలో పాల్గొనేందుకు మంగళవారం రేణిగుంట విమానాశ్రయానికి పవన్ చేరుకున్నారు. పవన్ కు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ ఘన స్వాగతం పలికి పుష్పగుచ్చాలు అందించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పవన్ పసుపులేటిని ఆప్యాయంగా పలకరించారు.

## కాకినాడ పోర్టు అడ్డాగా అక్రమంగా
# బియ్యం తరలింపు

### తనిఖీల్లో 26వేల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని స్వాధీనం

### నోటీసులు ఇచ్చి బాధ్యులను అరెస్ట్ చేయిస్తాం

### ఎంతటి వారైనా వదలబోమన్న మంత్రి నాదెండ్ల

కాకినాడ,ఆగస్ట్13: పౌరసరఫరాల శాఖను పూర్తిగా ప్రక్షాళన చేస్తామని ఎపి పౌరసరఫరాల శాఖ మంత్రి మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. వైకాపా పాలనలో ఓ కుటుంబం కాకినాడ పోర్టును అడ్డాగా మార్చుకొని, రేషన్ బియ్యం అక్రమాలకు పాల్పడిందని ఆరోపించారు. కాకినాడలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. జూన్‌లో నిర్వహించిన తనిఖీల్లో 26వేల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. రేషన్ బియ్యం అక్రమాల కేసులో విచారణ కొలిక్కి వచ్చిందని తెలిపారు. ఈ కేసులో ఎంతటి వారున్నా వదిలే ప్రసక్తే లేదని, చట్టప్రకారం వారిపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. కాకినాడ పోర్టు ఏర్పాటు చేసింది ఓ కుటుంబం కోసం కాదు.. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ కోసం. ఈ ప్రాంతానికి పెట్టుబడులు

మిగతా 2లో..



## అమెరికాలో భారత నూతన రాయబారిగా వినయ్ మోహన్ క్వాత్రా

మొదటిపేజీ తరువాయి..

2020 నుండి 2024 వరకు ఉన్నారు. అమెరికాలో భారత నూతన రాయబారిగావినయ్ మోహన్ క్వాత్రాకు స్వాగతం పలకడం ఆనందగా ఉందని చార్జ్ డి అఫైర్స్ శ్రీప్రియ రంగనాథన్ ఎక్స్‌లో పేర్కొన్నారు. ఆయన నాయకత్వంలో పనిచేయడానికి మేమంతా ఉత్సాహంగా ఉన్నామని అన్నారు. వినయ్ మోహన్ క్వాత్రా తన అధికారిక పత్రాలను అమెరికా అధ్యక్షుడు బైడెన్‌కు సమర్పించనున్నారు. 1988 బ్యాచ్‌కి చెందిన ఇండియన్ ఫారెన్ సర్వీసెస్ (ఐఎఫ్ఎస్) అధికారి క్వాత్రా ఫ్రాన్స్, నేపాల్‌లోనూ భారత రాయబారిగా ఉన్నారు. ఆ తర్వాత విదేశాంగ కార్యదర్శిగా నియమితులయ్యారు. అమెరికాలోని భారత రాయబార కార్యాలయంలో వాణిజ్య మంత్రిగా బాధ్యతలు చేపట్టారు.

## వక్ఫ్ జెపిసికి ఛైర్మన్‌గా జగదంబికాపాల్

మొదటిపేజీ తరువాయి..

నియంత్రించే అధికారాలను కేంద్ర ప్రభుత్వానికి, జిల్లా కలెక్టర్లకు దఖలుపరిచే విధంగా సవరణలు ప్రతిపాదించడం వివాదాస్పదమైంది. అంతేకాకుండా మహిళలతోపాటు, ముస్లిమేతరుల కు వక్ఫ్‌బోర్డుల్లో ప్రాతినిధ్యం కల్పించే ప్రతిపాదనపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. ఈ బిల్లును విపక్ష ఇండియా కూటమి పార్టీలకు చెందిన ఎంపీలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. దీంతో వెనక్కి తగ్గిన కేంద్రం బిల్లును సంయుక్త పార్లమెంటరీ కమిటీకి పంపేందుకు అంగీకరించింది. ఈ నేపథ్యంలోనే జేపీసీని ఏర్పాటు చేసింది. ఇందులో లోక్‌సభ నుంచి 21 మంది సభ్యులకు అవకాశం కల్పించారు. జగదాంబికా పాల్ (కమిటీ చైర్మన్), నిషికాంత్ దూబే, తేజస్వి సూర్య, అపరాజిత సారంగి, సంజయ్ జైస్వాల్, దిలీప్ సైకియా, అభిజిత్ గంగోపాధ్యాయ, డీకే అరుణ, గౌరవ్ గొగోయ్, ఇమ్రాన్ మసూద్, మొహమ్మద్ జావేద్, మౌలానా మొహిబుల్లా నాద్వి, కళ్యాణ్ బెనర్జీ, ఎ రాజా, లావు శ్రీ కృష్ణ దేవరాయలు, దిలేశ్వర్ కమైత్, అరవింద్ సావంత్, సురేష్ గోపీనాథ్, నరేష్ గణపత్, అరుణ్ భారతి, అసదుద్దీన్ ఒవైసీ కమిటీ సభ్యులుగా ఉన్నారు. ఇక రాజ్యసభ నుంచి బ్రిజ్ లాల్, మేథా విక్రమ్ కులకర్ణి, గులాం అలీ, రాధా మోహన్ దాస్ అగర్వాల్, సయ్యద్ నజీర్ హుస్సేన్, మొహమ్మద్ నదీముల్ హఖ్, విజయసాయి రెడ్డి, మొహమ్మద్ అబ్దుల్లా, సంజయ్ సింగ్ , ధర్మశాల వీరేంద్ర హెగ్డే ఈ కమిటీకి సభ్యులుగా వ్యవహరించనున్నారు.

## ఎపిలో మెడికల్ కాలేజీల్లో ఈడబ్ల్యూఎస్ కోటా

మొదటిపేజీ తరువాయి..

ఆంధ్రప్రదేశ్ లోనూ వైద్యకళాశాలల్లో ప్రవేశాలు గందరగోళంగా మారాయి. ఏపీలో మెడికల్ కాలేజీల్లో ఈడబ్ల్యూఎస్ కోటా సీట్ల కేటాయింపు జీవోను ఏపీ హైకోర్టు నిలిపివేసింది. ఈ మేరకు మంగళవారం ఏపీ హైకోర్టు ఈడబ్ల్యూఎస్ కోటా జీవో నిలిపివేస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఈడబ్ల్యూఎస్ కోటా సీట్లకు సంబంధించిన జీవోను సవాలు చేస్తూ కొందరు విద్యార్థులు పిటిషన్ దాఖలు చేశారు. ఏపీ హైకోర్టులో ఆ పిటిషన్లపై విచారణ జరిగింది. ప్రైవేటు మెడికల్ కాలేజీల్లో సీట్ల సంఖ్య పెంచకుండానే జోవో ఇచ్చారని, ఆ నిర్ణయం తీసుకున్నాకే.. ఈడబ్ల్యూఎస్ కోటా సీట్లు భర్తీ చేయాలని పిటిషనర్ తరపు లాయర్ హైకోర్టులో వాదనలు వినిపించారు. అలా జరగని పక్షంలో ఓపెన్ కేటగిరీ (క్షూని అజీబి।ఐనీసా) విద్యార్థులు నష్టపోయే అవకాశాలు అధికమని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈ వాదనలు విన్న అనంతరం ఈడబ్ల్యూఎస్ కోటా సీట్లకు సంబంధించిన జీవోను నిలిపివేస్తూ రాష్ట్ర హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

# అదానీ-సెబీ బంధం దేశంలోనే అతిపెద్ద కుంభకోణం



మొదటిపేజీ తరువాయి..

మంగళవారం సమావేశం జరిగింది. అదానీ-సెబీకి సంబంధం ఉన్న హిండెన్‌బర్గ్ వ్యవహారం దేశంలోనే అతిపెద్ద కుంభకోణంగా నిలవడంపై ప్రధానంగా చర్చించాం' అని కేసీ వేణుగోపాల్ తెలిపారు. ఈ కుంభకోణంలో మోదీ ప్రమేయంపై ఆరోపణలు గుప్పి?స్తూ, ప్రధానంగా తాము రెండు అంశాలపై దేశవ్యాప్త ఆందోళనలకు నిర్ణయించామని చెప్పారు. ప్రధాన మంత్రి పూర్తి ప్రమేయం ఉన్న అదానీ మెగా స్కామ్‌పై జేపీసీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఫైనాన్షియల్ మార్కెట్ రెగ్యులేషన్ విషయంలో పూర్తిగా మోదీ రాజీపడ్డారని ఆరోపించారు. సెబీ బాస్ రాజీనామా చేయాలనేది కూడా తమ మరో డిమాండ్ అని చెప్పారు. దేశవ్యాప్త నిరసనల్లో భాగంగా ఆయా నగరాల్లోని ఈడీ కార్యాలయాలను ముట్టడిస్తామని తెలిపారు. సెబీ చైర్‌పర్సన్ మాధబి పురి బచ్‌పై ఆగస్టు 10న హిండెన్‌బర్గ్ రీసెర్చ్ సంచలన ఆరోపణలు చేసింది. అదానీ గ్రూప్ సంస్థల షేర్ల విలువను కృత్రిమంగా పెంచేందుకు వినియోగించిన మారిషస్ ఫండ్‌లలో మాధబి పురి, ఆమె భర్తకు వాటాలున్నాయని ఆరోపించింది. దీనిపై బచ్ ఘాటుగా స్పందించారు. ఇది వ్యక్తిత్వ హననమేనని అన్నారు. అదానీ గ్రూప్ సైతం హిండెన్‌బర్గ్ ఆరోపణలు కొట్టివేసింది. సెబీ చైర్‌పర్సన్‌తో కానీ, ఆమె భర్తతో కానీ తమకు ఎలాంటి వాణిజ్య సంబంధాలు లేవని తెలిపింది.

## తుంగభద్ర కొత్త గేటు అమర్చే ప్రక్రియ

మొదటిపేజీ తరువాయి..

చేయనున్నారు. దీనికి సంబంధించిన పనులను జిందాల్‌తో పాటు మరో రెండు సంస్థలకు అప్పగించారు. గేటు ముక్కలను తయారు చేసి తుంగభద్ర డ్యామ్ వద్దకు తీసుకొచ్చేలా చర్యలు తీసుకుంటున్నారు. మూడు సంస్థలు తయారు చేసిన గేటు ముక్కలను ప్రవాహం మీద ఉంచి అక్కడే వెల్డింగ్ చేసి అతుకులు పెట్టనున్నారు. 8 అడుగుల ఎత్తులో భారీగా వెళుతున్న ప్రవాహం మీది నుంచి నీటిని అడ్డుకుంటూ గేటును కిందికి దించనున్నారు. నిండుగా ఉన్న ప్రాజెక్టునుంచి నీరు వెళుతుండగా గేటు అమర్చడం సాహసోపేతమైన చర్యగా నిపుణులు పేర్కొంటున్నారు. నిర్వహణ లోపం కారణంగానే ప్రాజెక్టులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఏపీ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. గత వైకాపా ప్రభుత్వం ప్రాజెక్టుల నిర్వహణ కోసం నిధులు వెచ్చించలేదని విమర్శించారు. తుంగభద్ర డ్యామ్‌ను మంత్రి పయ్యావుల కేశవ్‌తో కలిసి ఆయన ఈ ఉదయం పరిశీలించారు. సాధ్యమైనంత తర్వలో స్టాప్‌లాగ్ గేటు ఏర్పాటు చేస్తామని చెప్పారు. భవిష్యత్ కార్యాచరణపై నిపుణులతో చర్చిస్తామని మంత్రి పయ్యావుల అన్నారు. డ్యామ్ పటిష్ఠత, మరమ్మతులపై అధికారులతో మంత్రులు సమీక్షించనున్నారు. తుంగభద్ర ప్రాజెక్టులో వరద ఉధృతికి 19వ గేటు కొట్టుకు పోయిన విషయం తెలిసిందే. దీంతో మూడు రోజులుగా లక్షల క్యూసెక్కుల నీరు వృథాగా వెళ్తోంది. వరదను అడ్డుకునేందుకు తాత్కాలిక గేటు ఏర్పాటు చేసేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు. మరోవైపు నేడు తుంగభద్ర డ్యామ్ వద్దకు కర్ణాటక సీఎం రానున్నారు.

# అగ్రిగోల్డ్ భూముల విషయంలో అవకతవకలు



మొదటిపేజీ తరువాయి..

ప్రభుత్వ అధికారులు ఈ కేసులో దోషులుగా ఉన్నారని చెప్పారు. అందుకే తమ విచారణ వేరుగా సాగిస్తున్నట్టు తెలిపారు. సీఐడీ, ఏసీబీ అధికారుల విచారణ నివేదికలను ఉన్నతాధికారు లకు వివరిస్తామన్నారు. తమ దర్యాప్తులో ఐదుగురు పేర్లు ఉన్నాయని, విచారణలో మరి కొన్ని పేర్లు రావొచ్చన్నారు. జోగి రమేష్ పాత్రపై విచారణ జరుగుతోందని, ఆయన ప్రమేయంపై నిర్ధారణ అయితే కేసు నమోదు చేస్తామని పేర్కొన్నారు. 87 సర్వే నెంబరులో ఎలాంటి సబ్‌డివిజన్‌లు జరగలేదన్నారు. అవ్వా శేష నారాయణ ఫిర్యాదు మేరకు విచారణ ప్రారంభించామని, అక్రమ రిజిస్ట్రేషన్‌లు జరిగాయని తేలాకే కేసు నమోదు చేశామని చెప్పారు. సర్వే నెంబర్ 88లో స్థలం కొని 87 సర్వే నెంబర్‌లో ఉందని మార్పు చేసుకున్నారని, ఇదంతా కుట్ర ప్రకారమే జరిగిందని వెల్లడించారు. గ్రామ, మండల సర్వేయర్లను మేనేజ్ చేశారన్నారు. సర్వేయర్ రమేష్, జోగి రాజీవ్‌లను కోర్టులో హాజరుపరుస్తామన్నారు. అగ్రిగోల్డ్ భూముల కొనుగోలు వ్యవహారం కేసులో మాజీ మంత్రి జోగి రమేశ్ కుమారుడు జోగి రాజీవ్‌ను ఏసీబీ అధికారులు మంగళవారం అరెస్టు చేశారు. ఈ కేసులో ఆయన నిందితుడిగా ఉండడంతో అదుపులోకి తీసుకున్నారు. కాగా ఈ కేసులో కొందరు నిందితులు ఉన్నారు. 1. జోగి రాజీవ్, 2. జోగి సోదరుడు వెంకటేశ్వరరావు, 3. అడుసుమిల్లి మోహన రంగ దాసు, 4. వెంకట సీతామహాలక్ష్మి, 5. సర్వేయర్ దేదీప్య 6. మండల సర్వేయర్ రమేశ్, 7. డిప్యూటీ తహశీల్దార్ విజయ్ కుమార్, 8. విజయవాడ రూరల్ ఎమ్మార్వో జాహ్నవి, 9. విజయవాడ రిజిస్ట్రార్ నాగేశ్వరరావులు ఈ జాబితాలో ఉన్నారని అధికారులు తెలిపారు. కాగా మిగతా వారిని పోలీసులు త్వరలో విచారించే అవకాశం ఉంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వైసీపీ నేత, మాజీ మంత్రి జోగి రమేష్ బండారం బహిర్గతమవుతోంది. ఏసీబీ మరిన్ని వివరాలు సేకరిస్తుండడంతో జోగి కుమారుడు మెడకు ఉచ్చు బిగిస్తోంది. కాగా విజయవాడ రూరల్ మండలంలోని అంబాపురంలో అగ్రిగోల్డ్ భూముల రిజిస్ట్రేషన్ వ్యవహారంలో జోగి కుటుంబం అక్రమాలు వెలుగులోకి వస్తున్నాయి. ఆయన అక్రమాలపై ఏడాది క్రితం అగ్రిగోల్డ్ యాజమాన్యం ఫిర్యాదు చేసినప్పటికీ వైసీపీ ప్రభుత్వం పట్టించుకోలేదు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కేసులో కదలిక వచ్చింది. అంబాపురంలో సర్వే నెం. 88లోని 2160 గజాల అగ్రిగోల్డ్ స్థలాన్ని సీఐడీ గతంలోనే అటాచ్ చేసింది.

వేరేవారి పేరుపై నకిలీ రిజిస్ట్రేషన్ చేసి మళ్లీ తమ పేరిట రిజిస్ట్రేషన్ చేసేందుకు జోగి రమేష్ కుట్ర చేసినట్లు రెవెన్యూ నివేదికలో తేటతెల్లమైంది. వేరే వారి దగ్గర నుంచి ఈ స్థలాన్ని జోగి రమేష్ కుమారుడు జోగి రాజీవ్, జోగి సోదరుడు వెంకటేశ్వరరావు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. మళ్లీ ఈ స్థలాన్ని విజయవాడకు చెందిన వేరే వారికి అమ్మేశారు. ఈ విషయంలో తమ పేరు బయటకు రాకుండా జాగ్రత్తపడ్డారు. ఈ మొత్తం వ్యవహారంలో అప్పటి మంత్రి జోగి రమేష్ ఉన్నారని అధికారులు చెబుతున్నారు. మొత్తం రూ. 7 కోట్లు విలువైన స్థలం కబ్జా అయినట్లు అధికారులు లెక్క తేల్చారు. కాగా సీఐడీ తనఖాలో ఉన్న స్థలాన్ని ఎలా రిజిస్ట్రేషన్ చేశారనే అంశంపై ఏసీబీ అధికారులు ఆరా తీస్తున్నారు. కాగా మాజీ మంత్రి జోగి రమేష్ ఈరోజు (మంగళవారం) సాయంత్రం మంగళగిరి డీఎస్పీ ఆఫీసులో విచారణకు హాజరుకానున్నారు. చంద్రబాబు నివాసంపై దాడి కేసులో విచారణకు రావాలని పోలీసుల నోటీసులు ఇచ్చారు. కాగా మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత జోగి రమేష్ ఇంట్లో ఏసీబీ సోదాలు చేస్తోంది. ఇబ్రహీంపట్నంలోని రమేష్ నివాసంలో మంగళవారం తెల్లవారుజామున 15 మంది అధికారుల బృందం రంగంలోకి దిగి సోదాలు చేపట్టింది.

రమేష్ ఇంట్లో ఉన్న కీలక డాంక్యుమెట్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అగ్రిగోల్డ్ భూముల విషయంలో జోగి రమేష్‌పై ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. చాలామంది బాధితులు ఆయనపై ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారు. మంత్రిగా ఉన్న సమయంలో అవినీతి, అక్రమాలకు పాల్పడినట్లు అధికారుల దృష్టికి రావడంతో ఏసీబీ అధికారులు తనిఖీలు చేపట్టారు. ఈ సోదాల్లో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వస్తున్నట్లు సమాచారం.

## విజయవాడలో పంద్రాగస్ట్ వేడుకలు

మొదటిపేజీ తరువాయి..

జసంతృప్తి వ్యక్తం చేశారు. 78వ స్వాతంత్య దినోత్సవ వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దిశానిర్దేశం చేశారు. స్వాతంత్య దినోత్సవ వేడుకలకు గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. త్రివర్ణ శోభిత వేడుకలకు సంబంధించి అడిషనల్ డీజీపీ (ఎఫ్ఏసీ), ఏపీఎస్పీ బెటాలియన్స్, ఐజీపీ (శాంతిభద్రతలు) సీహెచ్ శ్రీకాంత్ నోడల్ అధికారిగా, ఎన్‌టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్‌వీ రాజశేఖర బాబు పోలీస్ సమన్వయ అధికారిగా, ప్రోటోకాల్ డైరెక్టర్ ఎం.బాలసుబ్రమణ్యం రాష్ట్ర సమన్వయ అధికారిగా వ్యవహరిస్తారు. ఏఎస్ఆర్ జిల్లా అడిషనల్ ఎస్పీ కె.ధీరజ్ పరేడ్ కమాండర్‌గా, ఏపీఎస్పీ 14వ బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ పీవీ హనుమంతు పరేడ్ సెకండ్-ఇన్-కమాండ్‌గా, పరేడ్ అడ్జుటెంట్‌గా ఏపీఎస్పీ 3వ బెటాలియన్ ఆర్ఐ టి.ప్రభాకర్‌రావు వ్యవహరించనున్నారు. స్వాతంత్య దినోత్సవ వేడుకల కవాతులో తెలంగాణ స్టేట్ పోలీస్, ఏపీఎస్పీ రెండో బెటాలియన్ (కర్నూలు), ఏపీఎస్పీ మూడో బెటాలియన్ (కాకినాడ), ఏపీఎస్పీ 11వ బెటాలియన్ (కడప), ఏపీఎస్పీ 16వ బెటాలియన్ (విశాఖపట్నం), ఎన్‌సీసీ బాలురు, ఎన్‌సీసీ బాలికలు, ఏపీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్, ఏపీ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్, భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఏపీ రెడ్‌క్రాస్ సొసైటీ, ఏపీ సైనికల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ బృందాలు పాల్గొననున్నాయి. బ్రాస్‌బ్యాండ్స్ విభాగంలో కర్నూలు, కాకినాడ, విజయనగరం, మంగళగిరి, వెంకటగిరి, కడప, అనంతపురం, విశాఖపట్నం ఏపీఎస్పీ బెటాలియన్లతో పాటు మంగళగిరి ఏపీఎస్పీ బెటాలియన్స్ పైప్‌బ్యాండ్, ఎస్ఏఆర్ సీపీఎల్ హైదరాబాద్ యూనిట్ బ్రాస్, పైప్ బ్యాండ్స్ బృందాలు పాల్గొననున్నాయి.

# విశాఖ స్థానిక ఎమ్మెల్సీ పోటీకి దూరం

మొదటిపేజీ తరువాయి..

చంద్రబాబు తెలిపారు. చంద్రబాబు అత్యంత హుందాగా వ్యవహరించారని కూటమి నేతలు కొనియాడారు. అధికారంలో ఉండి... గెలిచే అవకాశం ఉన్నా రాజనీతిజ్ఞుడిలా చంద్రబాబు వ్యవహరించారని నేతలు ప్రశంసలు కురిపించారు. గెలవాలంటే పెద్ద కష్టం కాదు...కానీ హుందా రాజకీయాలు చేద్దామని నేతలతో అన్నారు. చంద్రబాబు నిర్ణయాన్ని కూటమి పక్షనేతలు, జిల్లా నేతలు ఆమోదించారు. నాటి స్థానిక ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వ అక్రమాల కారణంగా నాడు



ఎన్నికల్లో పోటీకి దూరంగా టీడీపీ ఉందని చెప్పారు. అధికార మార్పిడి తర్వాత స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున కూటమి వైపు వచ్చారని వివరించారు. గెలుపు కాదు ప్రజల అభిప్రాయలు, విలువలు ముఖ్యమని చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రభుత్వం ముందున్న లక్ష్యం రాష్ట్ర పునర్నిర్మాణం అన్నివర్గాల అభివృద్ధి అని చంద్రబాబు ఈ సమావేశంలో కూటమి నేతలకు చంద్రబాబు తెలిపారు. మరోవైపు.. ఉమ్మడి విశాఖ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో పోటీచేయరాదని టీడీపీ అధినాయకత్వం నిర్ణయించింది. టీడీపీ కూటమి పక్షాల బలం పరిమితంగా ఉండటంతో ఈ నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. జీవీఎంసీ కార్పొరేటర్లు, నర్సీపట్నం, యలమంచిలి మున్సిపల్ కౌన్సిలర్లు, జడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులు ఇందులో ఓటర్లు. వీరిలో 60 శాతానికిపైగా వైసీపీ నుంచి గెలిచిన వారే. పోటీ పెడితే.. గెలిపిస్తామని కొందరు టీడీపీ ఎమ్మెల్యేలు ముందుకు వచ్చినా.. అంత ప్రయాస పడి గెలవాల్సిన అవసరం లేదని నాయకత్వం భావించింది. ఒక ఎమ్మెల్సీ సీటు కోసం అంతమందిని ప్రత్యర్థి పార్టీ నుంచి సమీకరించాల్సిన అవసరం లేదని, దాని వల్ల వచ్చే ప్రయోజనం కూడా లేదని అభిప్రాయపడినట్లు సమాచారం. నామినేషన్ల దాఖలుకు మంగళవారం చివరి రోజు. వైసీపీ అభ్యర్థి, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ నామినేషన్ సక్రమమని తేలితే ఆయన ఎన్నిక ఏకగ్రీవమవుతుంది.స్థానిక సంస్థల కోటాలో ఉమ్మడి విశాఖ జిల్లా ఎమ్మెల్సీ స్థానానికి వైసీపీ అభ్యర్థిగా మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ మూడు సెట్ల నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. సోమవారం ఆయన రిటర్నింగ్ అధికారి, విశాఖ జిల్లా జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్‌కు సమర్పించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బలం లేదని తెలిసి కూడా ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థిని నిలబెడితే దుశ్చర్య అవుతుందని వ్యాఖ్యానించారు. మొత్తం 838 ఓట్లలో వైసీపీకి 530 ఓట్లు ఉన్నాయని చెప్పారు. ఈ కార్యక్రమానికి అరకు ఎంపీ తనూజరాణి, నగర మేయర్ గొలగారి హరివెంకటకుమారి, మాజీ మంత్రులు బూడి ముత్యాలనాయుడు, గుడివాడ అమర్, కురసాల కన్నబాబు, మాజీ ఎంపీ బొత్స ఝాన్సీ తదితరులు హాజరయ్యారు. పార్టీ ఉత్తరాంధ్ర ఇన్‌చార్జి వైవీ సుబ్బారెడ్డి కలెక్టరేట్ ప్రధాన ద్వారం వరకు వచ్చి నాయకులను కలిసి వెళ్లిపోయారు. స్వతంత్ర అభ్యర్థిగా షేక్ సఫీ నామినేషన్ వేశారు. ఈనెల 30న జరుగనున్న విశాఖ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు నామినేషన్ల గడువు మంగళవారం ముగిసింది. పోటీ నుంచి కూటమి తప్పుకోవడంతో రంగంలో ఇద్దరే నిలిచారు. వైసీపీ అభ్యర్థిగా, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ , స్వతంత్ర అభ్యర్థిగా షఫీ ఉల్లా నామినేషన్ దాఖలు చేశారు. బుధవారం నామినేషన్ల పరిశీలన జరుగనుంది. రెండు నెలల క్రితం ఏపీలో జరిగిన సార్వత్రిక ఎన్నికకు ముందు వైసీపీ ఎమ్మెల్సీ శ్రీనివాస్ రాజీనామా చేసి జనసేనలో చేరారు. అయితే పార్టీ ఫిరాయింపులకు పాల్పడ్డారని ఆరోపిస్తూ వైసీపీ అధిష్టానం అప్పటి మండలి చైర్మన్‌కు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసింది. వాటిని పలు ధపాలుగా పరిశీలించిన మండలి చైర్మన్ చివరకు ఎమ్మెల్సీపై అనర్హత వేటు వేశారు. దీంతో ఖాళీ అయిన విశాఖ ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేసి ఎన్నికలను నిర్వహిస్తుంది. ఈ ఎన్నికల్లో ఉమ్మడి విశాఖ జిల్లాలో వైసీపీ 600 మంది ఎంపీటీసీ, జడ్పీటీసీలు కార్పొరేటర్ల సంఖ్యాబలం ఉంది. కూటమికి 200 పైగా మాత్రమే సభ్యులున్నారు. ఈ ఎన్నికల్లో పోటీ చేయాలని భావించిన కూటమి ప్రభుత్వం చివరకు హుందాగా రాజకీయాలు చేద్దామని, ఎవరిని ప్రలోభ పెట్ట వద్దని సూచిస్తూ ఎన్నికల్లో పోటీ వద్దంటూ చంద్రబాబు స్పష్టం చేశారు.

## కాకినాడ పోర్టు అడ్డాగా అక్రమంగా బియ్యం తరలింపు

మొదటిపేజీ తరువాయి..

రావాలన్న ఉద్దేశంతోనే పోర్టును ఏర్పాటు చేశారు. కానీ, గత ఐదేళ్లలో ఇక్కడికి ఇతరులెవరూ రాకుండా వైకాపా నేతలు హుకుం జారీ చేసి, అక్రమాలకు పాల్పడ్డారు. మీడియా ప్రతినిధులకు అనుమతి లేకుండా చేశారు. ఇక్కడి రేషన్ బియ్యాన్ని.. నూకలు, ఉప్పుడు బియ్యం పేరుతో రీ ప్యాకింగ్ చేసి విదేశాలకు ఎగుమతి చేశారు. అక్రమాలకు పాల్పడిన వారెవ్వరినీ వదలం.. చట్టప్రకారం కేసులు నమోదు చేసి, చర్యలు తీసుకుంటాం. త్వరలోనే 41ఏ ద్వారా నోటీసులిచ్చి అరెస్టు చేస్తాం. కాకినాడ పోర్టులో పని చేస్తున్న ఉద్యోగులు, హమాలీల సమస్యలను పరిష్కరిస్తాం' అని నాదెండ్ల తెలిపారు. అక్రమ రేషన్ బియ్యం రవాణా కాకినాడ పోర్టు ద్వారా జరిగిందని ఈ వ్యవహారంలో త్వరలో అరెస్టులుంటాయని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. ఉభయ గోదావరి జిల్లాల పర్యటనలో భాగంగా మంగళవారం కాకినాడలో మంత్రి మనోహర్ పర్యటించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పౌరఫరాలశాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం మంత్రి నాదెండ్ల మనోహర్ విలేకరులతో మాట్లాడుతూ త్వరలోనే 41ఎ నిబంధన కింద నోటీసులు ఇచ్చి రేషన్ బియ్యం అక్రమ తరలింపు చేసిన వారిని అరెస్టు చేస్తామన్నారు. ఇప్పటికే 6ఎ కింద నోటీసులు ఇచ్చి క్రిమినల్ కేసులను వారిపై నమోదు చేశామన్నారు. కాకినాడ పోర్టును రేషన్ బియ్యం అక్రమాలకు అడ్డాగా మార్చుకుని ఊహించని విధంగా గత ప్రభుత్వంలో రేషన్ బియ్యం అక్రమ తరలింపు జరిగిందని తెలిపారు. ఈ వ్యవహారమంతా ఒకే కుటుంబం కనుసన్నల్లోనే కార్యకలాపాలు నడిచాయని మంత్రి ఆరోపించారు. అనధికార కార్యక్రమాలు ఆగాలని ప్రభుత్వం భావిస్తుందని అందువల్ల చెక్ పోస్ట్ దగ్గర ఇబ్బందులు లేకుండా అదనపు సిబ్బందిని కూడా ఏర్పాటు చేస్తామన్నారు.

## గంజాయి బ్యాచ్ పై పోలీసుల దాడులు..

### విచ్చల విడిగా గాంజా తాగే 12 మంది అరెస్ట్.. రూ.46 వేలు విలువచేసే గంజాయి, మత్తు సిగరెట్లు సీజ్.. అరెస్టు వివరాలను వెల్లడించిన డి.ఎస్.పి కొండయ్య నాయుడు...

మదనపల్లె క్రైమ్ సూర్యా వాస్తవం న్యూస్:
గంజాయి బ్యాచ్ పై పోలీసులు మెరుపు దాడులు చేశారు. ఈ దాడిలో గంజాయి సేవిస్తున్న 12 మంది యువకులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి సుమారు రూ. 46000 విలువగల రెండు కిలోల గంజాయి, మత్తు నిచ్చే రూ. 14.400 విలువగల సిగరెట్లను సీజ్ చేశారు. గాంజా సేవించేందుకు ఉపయోగించే సామాగ్రిని సైతం స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు మంగళవారం స్థానిక తాలూక పోలీస్ స్టేషన్లో కేసు వివరాలను డిఎస్పి కొండయ్య నాయుడు, రూరల్




సర్కిల్ సీఐ రమేష్, తాలూకా సిఐ శేఖర్ లు వెల్లడించారు. డిఎస్పి మాట్లాడుతూ... ఆంధ్ర రాష్ట్రాన్ని డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చేందుకు ప్రభుత్వం ఎంతో కృత నిశ్చయంతో ఉందని, అందుకనుగుణంగా పోలీసు శాఖ విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో మదనపల్లి మండలం కొళ్లబైలు పంచాయతీ సమీపంలోని చెట్ల పొదల్లో గంజాయి బ్యాచ్ ఉన్నట్లు సమాచారం రావడంతో తాలూకా సిఐ శేఖర్ సిబ్బందితో దాడులు చేసి గంజాయి సేవిస్తున్న 12 మందిని మదనపల్లి తహసిల్దార్ ఖాజాబీ సమక్షంలో అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. వీరి వద్ద నుంచి రెండు కిలోల గంజాయి, వాటిని ఉపయోగించే సామాగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. విచారణలో రాయచోటి మండలం, కోన ప్రాంతానికి చెందిన మౌలా అనే వ్యక్తి నుంచి గంజాయిని తీసుకొస్తున్నట్లు గంజాయి సేవిస్తున్న యువకులు వెల్లడించినట్లు డిఎస్పి తెలిపారు. ఈ కేసులో మదనపల్లె పట్టణ పరిసర ప్రాంతాలకు చెందిన యువకులు పట్టుబడడం గమనార్హం. పట్టుబడ్డవారిలో గణేష్, బాలాజీ, సునీల్ కుమార్, కిషోర్ కుమార్, కళ్యాణ్, శివశంకర్, శ్రీనివాసులు, జగదీష్, వెంకటేష్, నిరంజన్, విష్ణు, బాబా ఫక్రుద్దీన్ లు ఉన్నారు. వీరందరూ కేవలం పాతికేళ్లలోపు వయసు వారు కావడమే విచారకరం. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ ఎక్కడైనా సరే మత్తు పదార్థాలు గంజాయి లాంటివి విక్రయిస్తే వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. ఒకసారి కేసులు నమోదైన తర్వాత మార్పు రాకపోతే వారిపై రౌడీ షీట్లు తెరుస్తామని, అప్పటికీ మారకపోతే పీడీ యాక్ట్ కూడా నమోదు చేసి గంజాయి రహిత ఆంధ్ర రాష్ట్రానికి కృషి చేస్తామని తెలిపారు. ఎక్కడైనా సరే గంజాయి విక్రయాలు చేస్తున్నట్లు సమాచారం తెలిస్తే తమకు తెలియజేయాలని కోరారు.

## ఆర్ బి ఐ అనుమతి పొందిన బ్యాంకుల్లోనే లావాదేవీలు ఉండాలి : రిజనల్ డైరెక్టర్ కమల్ ప్రసాద్

సూర్యవాస్తవం – భద్రాద్రి కొత్తగూడెం : రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అనుమతి పొందిన బ్యాంకుల్లోనే ప్రజలు ఆర్థిక లావాదేవీలు నిర్వహించాలని ఆర్బిఐ డైరెక్టర్ కమల్ ప్రసాద్ కోరారు. మంగళవారం ఆర్బిఐ హైదరాబాద్ శాఖ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమం నిర్వహించారు. భద్రాచలంలోని ప్రభుత్వ టి డబ్ల్యూ కళాశాలలో జరిగిన ఈ సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.




ఉపాధ్యాయులు దేశ భవిష్యత్తుకు మూల స్తంభాల లాంటి వారని కమల్ ప్రసాద్ చెప్పారు. ప్రస్తుత వైజ్ఞానిక సమాజంలో ప్రతి ఒక్కరికీ ఆర్థిక అక్షరాస్యత అవసరమన్నారు. ముఖ్యంగా ఉపాధ్యాయులు ఆర్థిక వ్యహారాల్లో అవగాహన కలిగి ఉంటే, వారు విద్యార్థులను విజ్ఞానవంతులుగా తీర్చిదిద్దే అవకాశం ఉందన్నారు. 2047 సంవత్సరానికి భారత్ వికసిత దేశంగా రూపుదిద్దుకోవాలంటే ప్రతి పౌరుడు ఆర్థిక క్రమశిక్షణతో మెలగడం చాలా అవసరం అన్నారు. ఈ సదస్సులో పాల్గొన్న మరో అతిధి ఆర్బిఐ డిప్యూటీ జియం జగదీష్ కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు, విద్యార్థులకు బ్యాంకులు అందిస్తున్న వివిధ సేవల గురించి చెప్పారు. ఇందులో రిజర్వ్ బ్యాంక్ పాత్ర, మంచి భవష్యత్తుకు ఆర్థిక సూత్రాలు, విద్యారుణాలు, సైబర్ భద్రతకు తీసుకోవలసిన జగ్రత్తలు జగదీష్ వివరించారు. అనంతరం ఆర్థిక అక్షరాస్యత కు సంబంధించిన పుస్తకాలు కళాశాల లైబ్రరీకి బహుకరించారు. రిజర్వ్ బ్యాంక్ 90 వసంతాలు పూర్తిచేసుకుంటున్న సందర్భంగా కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సపల్ డా .వీరా నాయక్, లీడ్ బ్యాంక్ మేనేజర్ రామిరెడ్డి, రిజర్వ్ బ్యాంక్ మేనేజర్లు పృథ్వి, అలి, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## అసైన్డ్ భూముల రిజిస్ట్రేషన్లపై 3 నెలల నిషేధం

మొదటిపేజీ తరువాయి..

అసైన్డ్ భూములను చౌకగా కొట్టేశారని మండిపడ్డారు. అసైన్డ్ చట్టానికి సవరణ వస్తుందని ముందే తెలుసుకొని వైసీపీ నేతలు ఒరిజనల్ అసైనీల నుంచి అతి తక్కువ ధరలకే భూములను కొనేశారని ఆరోపించారు. నిబంధనలకు విరుద్ధంగా అనర్హులకు అసైన్డ్ భూములను ఫ్రీ హోల్డ్ చేశారన్నారు. కొన్ని ప్రభుత్వ భూములను కూడా నిషేధిత జాబితా నుంచి ఫ్రీ హోల్డ్ చేశారన్నారు. ప్రజా అవసరాలకు ఉంచిన ప్రభుత్వ భూములను ఫ్రీ హోల్డ్ చేసి రిజిస్ట్రేషన్లు చేశారని తెలిపారు. రిజిస్టర్ అయిన అసైన్డ్ భూముల్లో



కొన్ని నిబంధనలకు విరుద్దంగా గిఫ్ట్ డీడ్లుగా చేసి ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 10 ఏళ్ల పరిమితి దాటని భూములను కూడా ఫ్రీ హోల్డ్ చేసినట్లు సమాచారముందన్నారు. ఫ్రీ హోల్డ్ వ్యవహారంలో జరిగిన తప్పులన్నింటీని సరిచేసేందుకే మూడు నెలల పాటు రిజిస్ట్రేషన్లను నిలిపివేసినట్లు స్పష్టం చేశారు. ఒరిజనల్ అసైనీలకు వందకు వంద శాతం పూర్తి న్యాయం చేస్తామన్నారు. ఫ్రీ హోల్డ్ పేరుతో అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు ఉంటాయని మంత్రి అనగాని సత్యప్రసాద్ హెచ్చరించారు.

## యూనివర్సిటీల్లో ఉన్నత విద్యలో మెరుగైన విద్య

మొదటిపేజీ తరువాయి..

అయ్యారు. ఈ మేరకు రాష్ట్రంలోని పలు విశ్వవిద్యాలయాల పనితీరు మెరుగుదలకు తీసుకోవాల్సిన చర్యలపై వారిద్దరూ కూలంకశంగా చర్చించారు. రీసెర్చ్, ఇన్నొవేషన్స్‌లో వెనకబడి ఉండటమే ఏపీలో ర్యాంకింగ్స్ తగ్గుదలకు కారణం అని ఆయన చెప్పారు. అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తేవడానికి అవసరమైన పాఠ్యాంశాల మార్పులు, ఇతర విధానాలను విశ్వవిద్యాలయాలతో పంచుకోవడానికి తాము సిద్ధంగా ఉన్నట్లు ప్రొఫెసర్ చౌదరి వెల్లడించారు. కార్యచరణ అమలుకు త్వరలోనే ప్రణాళిక రూపొందించనున్నట్లు మంత్రి లోకేశ్ చెప్పారు.

Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in

# సంపాదకీయం

## రాజకీయ పార్టీల మైండ్‌గేమ్!

తెలంగాణలో అధికారం కోల్పోయిన బిఆర్ఎస్‌కు ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికల్లో విజయం సాధించక పోవడంతో పలువురు ఎమ్మెల్యేలను కాంగ్రెస్‌కు కోల్పోవాల్సి వచ్చింది. ఇది ఎంతవరకు ఆ పార్టీని అస్థిర పరిచేది తెలియదు లేదు. పదిమంది పోయారని సరిపెట్టుకోవడానికి లేదు. గతంలో బిఆర్ఎస్ ఆడిన విధంగానే కాంగ్రెస్ కూడా పావులు వేస్తోంది. బిఆర్ఎస్‌ను బొందపెట్టడమే లక్ష్యంగా కాంగ్రెస్ బిజెపిలు పావులు కదుపుతున్నాయి. ఎందుకంటే ఇప్పటికే అనేకమంది బిఆర్ఎస్‌ను వీడి అధికార కాంగ్రెస్‌లో చేరుతున్నారు. ఎమ్మెల్యేలు జారుకుంటున్నారు. అధికారంలో లేకున్నా ఏపిలో వైకాపా టిడిపి ఉన్నా బలంగా నిలబడి తిరిగి అధికారం దక్కించుకుంది. పదేళ్ల అధికారంలో ఉన్న కుటుంబ పాలన వల్ల బిఆర్ఎస్ అధికారం కోల్పోయింది. అనేక అక్రమాలను మూటకట్టుకుంది. అవే ఇప్పుడు యమపాశాలై వెన్నాడుతున్నాయి. ఓటమి తరవాత అక్కడ బిఆర్ఎస్, ఏపిలో వైసిపి ఒకే తరహా గ్రామాలు ఆదుకున్నాయి. ఎమ్మెల్యేలను లేదా ఎంపిలను లేదా క్షేత్రస్థాయిలో క్యాడర్‌ను చేర్చుకోవడంలో తెలంగాణలో పోటీ కేవలం కాంగ్రెస్, బిజెపిల మధ్యనే ఉంది. ఈ రెండు పార్టీలు ఆధిపత్యం లక్ష్యంగా పెట్టుకుని పోరాడుతున్నాయి. దీంతో విపక్ష బిఆర్ఎస్‌లో చేరేందుకు ఎవరూ కూడా ముందుకు రావడం లేదు. పదేళ్లు అధికారంలో ఉన్న పార్టీ ఇంతగా ప్రజల్లో ఆదరణ కోల్పోవడం కేవలం బిఆర్ఎస్ మాత్రమే కనిపిస్తోంది. ఈ క్రమంలో వచ్చే స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ అత్యధిక సర్పంచ్ సీట్లు గెలిస్తేనే.రాజకీయంగా నిలుస్తుంది. అందుకే మైండ్ గేమ్ ఆడుతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో అనూహ్యంగా బిఆర్ఎస్ చతికిల బడటం, కాళేశ్వరం ప్రాజెక్టుపై జరుగుతున్న ప్రచారం, ఎమ్మెల్సీ కవిత మద్యం కుంభకోణంలో జైలుకు వెళ్లడం, ముఖ్యనేతలు అనుకున్న వారంతా కారు దిగి హస్తం పార్టీలోకో, బీజేపీ గూటికో చేరడం వంటి పరిణామాలతో గులాబీ పార్టీ ఉక్కిరి బిక్కిరి అవుతోంది. దీంతో పార్టీ క్యాడర్లో జోష్ నింపేందుకు కేసీఆర్ రంగంలోకి దిగాలని కోరుకుంటున్నారు. అసెంబ్లీ సమావేశాల్లో కీలకంగా వ్యవహ రిస్తారని అంతా అనుకున్నారు. కానీ అలాంటిదేమీ జరగలేదు. అసెంబ్లీ ద్వారా వచ్చిన అవకాశాన్ని కెసిఆర్ వదులుకున్నారు. రైతుల పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని చెప్పేందుకు జిల్లా యాత్రలు చేపట్టి. రైతులను పరామర్శించాలని లాభ ం లేకుండా పోయింది. ఇప్పుడు రుణమాఫీతో రైతుల్లో మళ్లీ కాంగ్రెస్ పట్ల ఆదరణ పెరిగింది. బీఆర్ఎస్ పార్టీతోనే రైతులకు లాభం జరుగుతుందని కెసిఆర్ ఎన్నికల ముందు యాత్ర ద్వారా చెప్పే ప్రయత్నం చేసినా ఫలితం దక్కలేదు. పార్లమెంట్ ఎన్నికల తరవాత మాతో 20మంది ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారని బీరాలు పలికి 10 మంది ఎమ్మెల్యేలను అప్పగించింది. అందుకే కెసిఆర్ తనముందున్న అన్ని అస్త్రాలను ఉ పయోగించాలని చూస్తున్నారు. అయితే ఇప్పుడిక్కడున్న బిఆర్ఎస్ ప్రజలు నమ్మే పరిస్థితి లేదు. కాంగ్రెస్ పార్టీ గెలుపు అంతా సీఎం రేవంత్ రెడ్డి తన భుజాల మీద వేసుకుని 8 ఎంపి స్థానాలు గెలుచుకున్నారు. బిఆర్ఎస్‌ను పూర్తిగా దెబ్బతీసేందుకు వ్యూహాలు రచిస్తున్నారు. మరో జాతీయ పార్టీ బీజేపీ మళ్లీ మోదీ క్రేజ్ గెలుపు తో దూకుడు మీద ఉంది. అయితే ఆ పార్టీకి కూడా అధ్యక్ష పదవి కోసం ఇప్పుడు కుమ్ములాటలు సాగుతున్నాయి. గులాబీ పార్టీని నిలుపుకునేందుకు మాజీ సీఎం ఆ పార్టీ అధినేత కేసీఆర్ రంగంలోకి దిగుతారని అనుకుంటున్నారు..ఆయన సైలెంట్‌గా ఉన్నారు. ఈ క్రమంలో బిఆర్ఎస్ బిజెపిలో విలీనం అవుతుందన్న ప్రచారం కూడా దెబ్బతీస్తోంది. దీని కోసం అన్ని పార్టీలు మైండ్ గేమ్ స్టార్ట్ చేశాయి. ప్రత్యర్థి పార్టీ ఎమ్మెల్యేలు తమతో టచ్‌లో ఉన్నారంటూ కాంగ్రెస్ మంత్రులు వ్యాఖ్యలు చేస్తున్నారు. త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వం కూలుతుందని బిజెపి, బిఆర్ఎస్‌లు ప్రచారం చేస్తున్నా అది పెద్దగా ప్రజలు పట్టించుకునే స్థాయిలో లేదు. స్థానిక ఎన్నికల తర్వాత బిఆర్ఎస్ పార్టీ ఉనికి కోల్పోతుందని జోస్యం చెబుతోంది. అయితే ఈ మూడు పార్టీలు తమదైన శైలిలో మానసిక యుద్ధానికి తెర లేపాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ 64 స్థానాలు గెల్చుకోగా, మిత్రపక్షం సీపీఐ ఒక స్థానంలో గెలిచింది. దీనికితోడు సిఎం రేవంత్‌రెడ్డి తీరుపై సానుకూల దృక్పథం రోజురోజూకూ బలపడుతోంది. అన్నింటికి మించి దొరల పాలనకు దూరంగా ఉంటున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో వెళ్లి పెట్టిన బీఆర్ఎస్ మళ్లీ కోలుకోకుండా ఉండేందుకు ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ ఆపరేషన్ ఆకర్ష్ చేపట్టింది. సిట్టింగ్ ఎంపీలు, ఎమ్మెల్యేలు, కింది స్థాయి బీఆర్ఎస్ క్యాడర్ లక్ష్యంగా ఈ ఆపరేషన్ సాగుతోంది. తెలంగాణలో తమ ప్రధాన ప్రత్యర్థి బీజేపీనే తప్ప బిఆర్ఎస్ కాదని నేతలు చెబుతున్నారు. బిజెపి కూడా కాంగ్రెస్ తమ ప్రధాన ప్రత్యర్థిగా చెబుతోంది. అయితే ఈ రెండు పార్టీలు బిఆర్ఎస్ లక్ష్యంగా విమర్శలకు పదును పెట్టాయి. బీఆర్ఎస్ దుకాణం బంద్ అవుతుందని, దాదాపు 25 మంది ఎమ్మెల్యేలు కారు దిగడం ఖాయమని ప్రచారం సాగుతోంది. బీఆర్ఎస్ లో నలుగురు మాత్రమే ఉంటారని, మిగతా వారంతా బయటకు రావడం ఖాయమని గులాబీ నేతలను మానసికంగా కృంగదీసేలా మంత్రులు తమ వ్యాఖ్యలు ముమ్మరం చేస్తున్నారు. ఏది ఏమైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందా.. ఊడుతుందా అంటూ...పొలిటికల్ మైండ్ గేమ్‌తో అధికార కాంగ్రెస్‌ను డిఫెన్స్‌లోకి నెట్టేందుకు కమలం నేతలు కామెంట్స్ చేస్తున్నారు.

## మండల తహసిల్దార్ బాబు రాజేంద్రప్రసాద్ ను కలిసిన జిల్లా తెలుగుదేశం పార్టీయువత నాయకులు

బంగారుపాళ్యం సూర్య వాస్తవం న్యూస్ ఆగస్టు 13.

చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండల తాసిల్దార్ కార్యాలయానికి నూతనంగా వచ్చిన బాబు రాజేంద్రప్రసాద్ ను జిల్లా తెలుగుదేశం పార్టీ యువత నాయకులు వినయ్ చౌదరి, బ్యాంకు సిబ్బంది టేకుమంద శ్రీనివాసులు మర్యాదపూర్వకంగా కలసి ఆయనకు శాలువా కప్పి స్వీట్స్ ను అందజేశారు. గతంలో బంగారుపాళ్యం మండలంలో పనిచేసిన కారణంగా తనను స్నేహపూర్వకంగా మిత్రులుగా ఎంతోమంది కలిశారని, నన్ను కలసిన వారి పట్ల వారికి రెవెన్యూ పట్ల ఎటువంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని వాటిని వెంటనే పరిష్కరిస్తానని తెలుగు యువత నాయకులకు తెలిపారు.



# భూమి సమస్యల శాశ్వత పరిష్కారానికి రెవెన్యూ సదస్సుల నిర్వహణ

**తల్లి తర్వాత మనం పూజించేది భూమిని**

**రైతు కంట్లో నీరు తుడిచేందుకే రెవెన్యూ సదస్సుల ఏర్పాటు**

**రెవెన్యూ సదస్సులలో అందరూ భాగస్వాములు కావాలి**

**పకడ్బందీగా రెవెన్యూ సదస్సులను నిర్వహించాలి**

**రాష్ట్ర రవాణా క్రీడా శాఖ మాత్యులు మరియు జిల్లా మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

**జిల్లాలో సెప్టెంబర్ ఒకటి నుంచి 45 రోజులపాటు రెవెన్యూ సదస్సులు**

**రెవెన్యూ సదస్సుల పర్యవేక్షణకు నోడల్ అధికారులు, ప్రత్యేక అధికారుల నియామకం**

**పారదర్శకంగా రెవిన్యూ సదస్సులను నిర్వహిస్తాం**

**జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**

అన్నమయ్య జిల్లా సూర్య వాస్తవం

రాష్ట్రంలో నెలకొన్న భూమి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకే రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుందని రాష్ట్ర రవాణా క్రీడల శాఖామాత్యులు, జిల్లా మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు.

మంగళవారం రాయచోటి కలెక్టరేట్ నందు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేలు, అధికారులు, రాజకీయ పార్టీ ప్రతినిధులతో జిల్లా మంత్రివర్యుల అధ్యక్షతన రెవెన్యూ సదస్సుల నిర్వహణపై సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా మంత్రివర్యులు మాట్లాడుతూ... మన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఈ ఐదు సంవత్సరాలలో చేయవలసిన పని ఏదైనా ఉందంటే అది రైతు కంట్లో నీరు తుడిచే బాధ్యత. ఆ బాధ్యతను నెరవేర్చడానికి ఇంత త్వరగా రెవిన్యూ సదస్సుల కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టడం పై ముఖ్యమంత్రి కి రెవిన్యూ మంత్రికి మనందరి తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నా. భారతదేశ వ్యవస్థలో తల్లి తర్వాత మనందరం పూజించేది భూమిని అనే విషయం అందరికీ తెలుసు. అలాంటి భూములు మనకు వంశపారపర్యంగా ముత్తాతలు తాతలు, తండ్రుల ద్వారా సంక్రమిస్తాయి. వాటికి వారసులు అజమాయిషిగా ఉంటున్నారు. భూములను మనకు చేరువచేసే వ్యవస్థ రెవిన్యూ మాత్రమే. రెవిన్యూ వ్యవస్థలో జరిగిన చిన్న చిన్న పొరపాట్ల వల్ల



చాలామంది రైతులు ఇబ్బందులు సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తోంది. భారతదేశ వ్యవస్థలో అన్ని వర్గాలలో ఉమ్మడి కుటుంబాలు విడిపోవడం ద్వారా తాత తండ్రుల నుంచి పైనుంచి కింది వరకు భూ వ్యవస్థ చిన్న భిన్నమైంది. ముఖ్యంగా ఏ ప్రాంతానికి, ఏ గ్రామానికి వెళ్లినా మాకు ఆన్లైన్ కాలేదని, మా భూములకు సరైన పాస్ పుస్తకాలు లేవు అని, వన్ బి అడంగల్ ట్యాంపరింగ్ జరిగిందని ఇలా అనేక సమస్యలు దృష్టికి తీసుకొస్తున్నారు. కొందరు అధికారుల చేతివాటం కావచ్చు.. ఇలాంటివి జరగడం వల్ల గత ఐదు సంవత్సరాలలో చాలామంది ఇబ్బందులకు గురి అవుతున్నారు. పిల్లల పెళ్లిళ్లు చేయాలన్న భూ రికార్డులు సరిగా లేక సమస్యలు, కోర్టులలో ఉన్న భూములు అమ్ముకోలేక కొందరు, భూమిపై రుణాలు పొందలేక పోతున్నామని ఇలా అనేకమంది బాధపడుతున్నారు. ఈ సమస్యలను అతి తొందరగా గుర్తించిన ప్రస్తుత ప్రభుత్వం... గ్రామాలకు అధికారులను పంపుతూ, మండల స్థాయిలో నోడల్ అధికారులను నియమించి, స్పెషల్ ఆఫీసర్లుగా ఐఏఎస్ లను పెట్టి రెవెన్యూ సదస్సులను పర్యవేక్షణ చేసేలా చర్యలు తీసుకున్న ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. అలాగే ముఖ్యంగా వంశపారపర్యంగా సంక్రమించే భూమి మన పేరున లేకపోతే ఎంత నరకయాతన అనుభవిస్తామో మనకందరికీ తెలుసు. కాబట్టి ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలి. మన రాజకీయ పార్టీలు వైరుధ్యాలు వైసమ్యాలు పక్కనపెట్టి రెవిన్యూ సదస్సులో పాల్గొని సమస్యల పరిష్కారంలో భాగస్వాములు కావడంతో పాటు రైతులకు ప్రజలకు అవగాహన కల్పించాలని కోరుతున్నాను. గ్రామాలలో ఎప్పుడెప్పుడు ఏ తేదీలలో ఈ రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తారన్న సమాచారాన్ని ముందుగానే ఆ గ్రామాలలో ప్రదర్శించాలి అలాగే టామ్ టామ్ ద్వారా ప్రజలకు తెలియజేయాలని కలెక్టర్కు అధికారులకు మంత్రి సూచించారు. జిల్లాలో నిర్వహించే రెవెన్యూ సదస్సులను విజయవంతం



చేయాలని మంత్రి పేర్కొన్నారు.

సమావేశంలో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రెవిన్యూ పరంగా ఏవైతే భూ సమస్యలు ఉన్నాయో వాటిని పరిష్కరించే దిశగా ప్రతి గ్రామంలో రెవిన్యూ సదస్సులను ఏర్పాటు చేయబోతున్నాం. వీటిని ఆగస్టు 15న జిల్లా మంత్రిగారు లాంచనంగా ప్రారంభించాలని ప్రభుత్వ ఆదేశాలు ఉన్నాయి. అయితే సాధారణ బదిలీలు ఉన్న దృష్ట్యా సెప్టెంబర్ ఒకటి నుంచి 45 రోజులపాటు ఈ సదస్సులను ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఆయా మండలాల్లోని తాసిల్దారు, డిటి, ఆర్ఐ, వీఆర్వో మండల్ సర్వేయర్ గ్రామ సర్వేయర్ ఫారెస్ట్ దేవాదాయ వక్ఫ్ అధికారులు ప్రజాప్రతినిధులు అందరు కూడా ఈ సదస్సులో పాల్గొంటారు. జిల్లాలో 472 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయి. 45 రోజులపాటు ఈ సదస్సులు నిర్వహిస్తాం. ఒక్కొక్క మండలంలో 15 నుంచి 20 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయి. పెద్ద గ్రామం అయితే ఉదయం నుంచి సాయంత్రం వరకు, చిన్న గ్రామం అయితే ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు సదస్సులను ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఒకసారి ఒక గ్రామంలో సదస్సు నిర్వహించిన పెద్దప రెండు మూడు రోజుల తర్వాత మరో గ్రామానికి వెళ్లడం జరుగుతుంది. సదస్సు నిర్వహణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక వ్యవస్థ ద్వారా రెవిన్యూ సమస్యలకు ఒక ప్రత్యేక ట్యాగ్ ద్వారా భూ సమస్యలు ఆక్రమణలు 22 అతిక్రమణాలు, అలాగే దారి సమస్య స్మశాన సమస్యలు తదితరాలపై స్వీకరించిన అర్జీలకు ఒక రసీదు ఇవ్వడం జరుగుతుంది. తర్వాత ఆ అర్జీని ఆన్లైన్ చేస్తాం. నిర్దేశించిన కాలపరిమితిలోగా సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని చెప్పారు. ఆయా గ్రామాల్లో రీ సర్వే జరిగిన ప్రాంతాల్లో వ్యక్తుల పేర్లు అలాగే లోగోలను రాళ్లపై వేయడం సరికాదని ప్రభుత్వం భావించింది. భూమి ఒక శాశ్వత హక్కు. ఆ భూమికి హక్కును కల్పించడమే తప్ప అందులో ఎవరి పేర్లు ఉండరాదని... గతంలో రీ సర్వే చేసి జారీ చేసిన పట్టాలను కలెక్ట్ చేసుకుని ఎటువంటి పేరు లేకుండా న్యూట్రల్ గా ప్రభుత్వ లోగో తో ఒక పట్టాదారు పాస్ పుస్తకం అందించడం జరుగుతుంది. ఏవైతే వ్యక్తుల నుంచి పట్టాలు తీసుకుంటామో డూప్లికేషన్ లేకుండా ఉండేందుకు వాటిని దగ్ధం చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమాలన్నీ చేయడానికి ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. జిల్లా మంత్రివర్యులు ఆధ్వర్యంలో మీ అందరికీ ఈ విషయాలను తెలియజేయాలని నేడు సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రెవెన్యూ సదస్సులను పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రతి మండలానికి ఒక నోడల్ అధికారిని నియమించామని, అలాగే జిల్లాలో జేసీతో పాటు ముగ్గురు సబ్ కలెక్టర్లను స్పెషల్ అధికారులుగా నియమించడం జరుగుతుందన్నారు. గ్రామాల్లో నిర్వహించే రెవెన్యూ సదస్సుల షెడ్యూల్ ముందుగానే ప్రకటిస్తామని అలాగే టామ్ టామ్ ద్వారా గ్రామాలలో విస్తృతంగా ప్రచారం చేస్తామని చెప్పారు. ప్రతి మండలం ప్రతి గ్రామంలో జరిగే రెవిన్యూ సదస్సుల్లో ప్రతి అర్జీదారుడికి న్యాయం జరిగే విధంగా అధికారులు ప్రజాప్రతినిధులు అందరూ సమన్వయంతో ముందుకు వెళతామని, అలాగే సమావేశంలో అందిన సూచనలు సలహాలను కూడా పరిగణలోకి తీసుకొని రెవెన్యూ సదస్సులను పటిష్టంగా నిర్వహిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు.

ఈ సందర్భంగా భూమి సమస్యల పరిష్కారానికి వివిధ అంశాలలో తీసుకోవాల్సిన చర్యలపై శాసనసభ్యులు, వివిధ పార్టీ ప్రతినిధులు తగు సూచనలు సలహాలు అందించారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, డిఆర్ఓ సత్యనారాయణరావు, రైల్వేకోడూరు, రాజంపేట ఎమ్మెల్యేలు అరవ శ్రీధర్, ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, వివిధ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## చిత్తూరు జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు కు ఘనంగా ఆత్మీయ వీడ్కోలు

చిత్తూరు, సూర్యా వాస్తవం న్యూస్ ఆగస్టు 13 :

తన విధి నిర్వహణ చురుకు గా ఉంటూ ఉత్తమమైన ప్రతిభ ను జిల్లా జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు కనపరిచే వారని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అభినందించారు.. మంగళవారం జిల్లా సచివాలయం లోని సమా వేశపు మందిరం లో జిల్లా జాయింట్ కలెక్టర్ గా పనిచేసి బదిలీ పై గుంటూరు మున్సిపల్ కమిషనర్ గా వెళుతున్న పి.శ్రీనివాసులు కి జిల్లా యంత్రాంగం తరపున ఆత్మీయ



వీడ్కోలు సమావేశం ఘనంగా జరిగింది... ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ.. జిల్లా జాయింట్ కలెక్టర్ వారు తన విధి నిర్వహణలో చురుకుగా ఉంటూ ఉత్తమమైన ప్రతిభ ను కనపరిచారని, జిల్లా కలెక్టర్ గా తాను బాధ్యత చేపట్టి 45 రోజులు అయ్యిందని, ఈ సమయం లో విధి నిర్వహణలో తనకు ఎంతోసహకరించారన్నారు. ఎంతో ప్రతిష్టాత్మకమైన ఎన్నికల నిర్వహణ లో బాధ్యతగా వ్యవహరించారన్నారు. ముఖ్యమంత్రి పర్యటనలు, ఇతర ప్రభుత్వ పథకాల అమలులో తనదైన ముద్ర వేశారన్నారు.

విధి నిర్వహణ లో జిల్లాలోని అధికారులతో సమన్వయం చేసుకుంటూ కింది స్థాయి అధికారులకు సలహాలు, సూచనలు అందించి ప్రభుత్వ కార్యక్రమాలను, పథకాలను విజయవంతం చేయడంలో సహకరించారన్నారు. గుంటూరు మున్సిపల్ కమిషనర్ గా బదిలీ పై వెళుతున్న చిత్తూరు జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు మాట్లాడుతూ... రాయలసీమ జిల్లా అయిన చిత్తూరు జిల్లా లో విధులు నిర్వర్తించడం చాలా ఆనందంగా ఉందని, జిల్లా లో కార్యక్రమాలను విజయవంతం చేయడం లో అధికారులందరూ కలసి కట్టుగా పని చేసేవారన్నారు. జిల్లా అధికారులు, ఆర్ డి ఓ లు, మండల స్థాయి అధికారుల సమన్వయం తో సాధారణ ఎన్నికలు, భూ సమస్యల పరిష్కారం, ఓటర్ జాబితా తయారీ, తదితర కార్యక్రమాలను సమర్థ వంతంగా నిర్వహించ గలిగానన్నారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు గల సిబ్బందితోసంయమనం తో ఉంటే ఉత్తమమైన ఫలితాలు వస్తాయని గ్రహించానన్నారు. ఉన్నతాధికారులు ఇచ్చిన విధులను భారంగా కాకుండా బాధ్యతగా, అవకాశంగా భావించాలన్నారు. అసిస్టెంట్ కలెక్టర్ హిమ వంశీ మాట్లాడుతూ...జిల్లా జాయింట్ కలెక్టర్ వారు సాధారణ ఎన్నికల నిర్వహణ లో అందరి ఆర్ ఓ లకు మార్గదర్శకంగా ఉంటూ అంకితభావం తో చిరునవ్వు తో అధికారుల సందేహాలను ఓపిక తో నివృత్తి చేసేవారని తెలిపారు. డి ఆర్ ఓ బి.పుల్లయ్య మాట్లాడుతూ..సాధారణ ఎన్నికల



సమయంలో జెసి చిత్తూరు ఆర్ ఓ గా పనిచేస్తూ..మిగిలిన ఆర్ ఓ లకు దిశా నిర్దేశం చూస్తూ మంచి మార్గ దర్శకులుగా పని చేశారని, రెవిన్యూ సమస్యల పరిష్కార ము పై ప్రత్యేక శ్రద్ధ తో పని చేశారు.. అధికారులను సమన్వయం చేసుకొని ప్రభుత్వ కార్య క్రమాలను విజయవంతం చేయడంలో అందరికీ మార్గదర్శకులు అన్నారు. డ్వామా పిడి ఎన్.రాజ శేఖర్ మాట్లాడుతూ జిల్లాలో 2024 సాధారణ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఎన్నికల సిబ్బంది కి ట్రైనింగ్, కమ్యూనికేషన్ ప్లాన్ అంశాలను సమర్థ వంతంగా నిర్వహించారన్నారు. నాయకత్వ లక్షణాలతో, లోతైన పరిజ్ఞానంతోప్రభుత్వ పథకాల అమలులో జిల్లా అధికారులకు దిశా నిర్దేశం చేసేవారన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండే వారన్నారు. ఈ సమావేశం లో ఆర్ డి ఓ లు, జిల్లా అధికారులు మాట్లాడుతూ..జెసి నిబద్ధత తో ఓపిక గా అధికారులకు తగు సూచనలు ఇస్తూ వారితో సమన్వయం చేసుకొని పనులను విజయ వంతంగా పూర్తి చేయించే వారని, ఎన్నికల సమయంలో ప్రశాంత వాతావరణం లో ఎటువంటి సమస్య లేకుండా విజయవంతం చేయడం లో వీరి ప్రత్యేకత కనపడుతుందని, వీరి పనితీరు అందరికీ మార్గదర్శకం అని బదిలీ పై వెళుతున్న గుంటూరు మున్సిపల్ కమిషనర్ గా, మరెన్నోఉన్నత పదవులు పొందాలని,ఆ వెంకటేశ్వర స్వామి వారిఆశీస్సులు ఎల్ల వేళలా ఉండాలని తెలిపారు.. ఈ ఆత్మీయ వీడ్కోలు వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, ఆర్డీఓలు చిన్నయ్య, మనోజ్ రెడ్డి శ్రీనివాసరాజు, వెంకట్ రెడ్డి, కలెక్టరేట్ ఏఓ కులశేఖర్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆడపిల్లల చట్టాలపై అవగాహన సదస్సు సిఐ జనార్ధన్

-గుడ్ టచ్ బ్యాక్ టచ్ గురించి వివరించిన సిఐ

హిందూపురం రూరల్ ఆగస్టు 13 సూర్య వాస్తవం



టేకులోడు లోని ఎం జె పి ఏ పాఠశాలను మంగళవారం సందర్శించారు సీఐ జనార్ధన్ ,ఈ సందర్భంగ విద్యార్థినిలకు పలు విషయాల పై అవగాహన కల్పించారు,అంతే కాకుండ అమ్మాయిలకు గుడ్ టచ్ బాడ్ టచ్ గురించి వివరించారు ఎవరైనా ఆడపిల్లలపై అమాయకంగా చేయి వేసి పిల్లలు ఇబ్బంది కలిగేలాగా ఉంటే అది బ్యాడ్ టచ్ అని తల మీద చేయి పెట్టి మాట్లాడితే అది గుడ్ టచ్ వివరించారు .ఆడ పిల్లల కోసం ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన ఎన్నో కఠినమైన చట్టాలు ఉ న్నాయని వివరించారు ,మీకు ఎవరైన ఇబ్బంది పెట్టిన,ఈవ్ టీజింగ్ చేసిన వెంటనే



పోలీసులకు సమాచారం అందించాలని,లేదా డయల్ 100 కు ఫోన్ చేయాలన్నారు,మీ తల్లిదండ్రులు ఏన్నో ఆశలతో మిమ్మలని చదివిస్తున్నారని, మీరు అందరు బాగా చదివీ భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని మీ తల్లిదండ్రులకు ఆశలను నిజం చేయాలన్నారు కోరారు.

**మంచిమాట**

మనిషికి తృప్తి తనకున్న సంపద విషయంలో ఉండొచ్చుగానీ విజ్ఞానం విషయంలో ఉండకూడదు.

- సర్వేపల్లి రాధాకృష్ణన్

## అపోలో కాలేజీ వారు నిర్వహించిన యాంటి ర్యాగింగ్ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న చిత్తూరు జిల్లా ఎస్పీ శ్రీ వి.ఎన్. మణికంఠ చందోలు, ఐపీఎస్.

**వ్యక్తిత్వాన్ని నాశనం చేసే ర్యాగింగ్, సమాజాన్ని కూల్చుతుంది**

**ర్యాగింగ్‌కు వ్యతిరేకంగా నిలబడండి, భవిష్యత్తు మెరుగ్గా ఉండడానికి కృషి చేయండి.**

**భయపడకండి, ర్యాగింగ్‌ను నిలిపివేయండి, సమాజానికి దిశానిర్దేశం చేయండి**

**ఏ రకమైన ర్యాగింగ్ జరిగినా, వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయండి. మీ భద్రతా హక్కులు మీ చేతిలో ఉన్నాయి.**

**- జిల్లా ఎస్పీ వి.ఎన్. మణికంఠ చందోలు, ఐపీఎస్.**

చిత్తూరు, సూర్యా వాస్తవం న్యూస్ ఆగష్టు 13 : కాలేజీ విద్యార్థులతో ఎస్పీ మాట్లాడుతూ ర్యాగింగ్ అనేది విద్యాసంస్థలలో ఒక తీవ్రమైన సమస్య. విద్యార్థులు అనుభవించే హింస, నైతిక దారుణం, మరియు మానసిక క్షోభలను కలిగించే ప్రవర్తనగా



ఇది చెప్తారు. ఈ కార్యక్రమాలు విద్యార్థుల జీవితాలను తీవ్రంగా ప్రభావితం చేస్తాయి, మరియు వారి భవిష్యత్తు మీద కూడా ప్రతికూల ప్రభావం చూపుతాయి. ర్యాగింగ్ వ్యతిరేక చట్టాలు మన దేశంలో ఈ ప్రవర్తనను నివారించడానికి ప్రవేశపెట్టబడ్డాయి. ర్యాగింగ్ నిషేధం మరియు నిర్మూలన చట్టం, 1997 అనేది భారతదేశంలో విద్యా సంస్థల్లో ర్యాగింగ్‌ను నిషేధించడం మరియు నిర్మూలించడం లక్ష్యంగా పెట్టుకున్న చట్టం. ఈ చట్టాల ప్రకారం, ర్యాగింగ్ చేసే విద్యార్థులపై కఠినమైన చర్యలు తీసుకుంటారు. ఏ విద్యాసంస్థ లోపల లేదా వెలుపల ర్యాగింగ్ నిషేధించబడింది, ర్యాగింగ్ వల్ల ఎవరి మరణానికి కారణమైన లేదా ఆత్మహత్యకు ప్రేరేపించిన వ్యక్తికి జీవిత ఖైదు లేదా పదేళ్ల వరకు పొడిగించబడే జైలు శిక్ష మరియు యాభై వేల రూపాయల వరకు జరిమానా విధించబడుతుంది. ఈ చట్టాలు విద్యార్థులను ర్యాగింగ్ నుండి రక్షించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయి. ర్యాగింగ్ వ్యతిరేక చట్టాలు విద్యార్థుల రక్షణకు ముఖ్యమైన సాధనంగా మారాయి. "ర్యాగింగ్ అనేది నేరమని తెలుసుకోవడం ప్రతి విద్యార్థి బాధ్యత". ఈ క్రమంలో, విద్యార్థులు ర్యాగింగ్ యొక్క దుష్పరిణామాలను అర్థం చేసుకోవడం అత్యవసరం. ఇది విద్యార్థుల మానసిక ఆరోగ్యాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. ర్యాగింగ్ అనుభవించిన విద్యార్థులు తీవ్ర మానసిక క్షోభకు గురవుతారు, మరియు కొందరు విద్యార్థులు ఈ క్షోభను



తట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడతారు. "ర్యాగింగ్ అనేది ఒక మానవతా వ్యతిరేక చర్య" అని తెలిపారు. విద్యార్థుల మధ్య సహకారంతోనే ర్యాగింగ్‌ను పూర్తిగా నిషేధించవచ్చు. సీనియర్ విద్యార్థులు తమ జూనియర్‌లను ప్రోత్సహించాలి మరియు వారికి సహాయపడాలి. ర్యాగింగ్‌కి బదులుగా, స్నేహపూర్వక సమూహాలుగా మారి, తార్కికంగా ఆలోచిస్తూ పరిష్కార మార్గాలను కనుగొనవలసిన అవసరం ఉంది. ర్యాగింగ్ వ్యతిరేక చట్టాల యొక్క అవసరం గురించి ప్రతి విద్యార్థి కూడా తెలుసుకోవాలి. "ర్యాగింగ్ వ్యతిరేక చట్టాలు విద్యార్థుల భద్రతకు ప్రధాన ఆధారం" అని తెలిపారు. విద్యార్థులు ర్యాగింగ్ ప్రవర్తనను సమర్థించకూడదు మరియు ఇలాంటి చర్యలను నిరోధించడానికి ప్రతిఒక్కరు తమవంతు సహాయం చేయాలి. ర్యాగింగ్ వ్యతిరేక చట్టాలు విద్యార్థుల భద్రతను పెంచడానికి, మరియు విద్యాసంస్థల సమర్థతను పెంచడానికి ఎంతో అవసరమైనవి. "ర్యాగింగ్ కి వ్యతిరేకంగా పోరాడటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి" అని సూచించారు. ఇదే విధంగా, ర్యాగింగ్ విషయంలో కఠినంగా వ్యవహరించడం అవసరం. విద్యాసంస్థలు తమ విధానాలను మరింత కఠినంగా అమలు చేయాలి. ర్యాగింగ్‌కి సంబంధించిన నిబంధనలు, శిక్షలు విద్యార్థులకు స్పష్టంగా తెలియజేయాలి. ర్యాగింగ్‌కు పాల్పడిన విద్యార్థులకు కఠిన శిక్షలు విధించడం ద్వారా, ఇతర విద్యార్థులకు అది ఒక గుణపాఠం అవుతుంది. అంతేకాకుండా, ర్యాగింగ్ విషయంలో బాధితులు ముందుకు వచ్చి తమ బాధలను తెలియజేయడానికి ప్రోత్సాహించాలి. "ర్యాగింగ్ బాధితులు తమ బాధలను మరుగున పెట్టకూడదు" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అపోలో కాలేజీ వైస్ చాన్సర్ డా.వినోద్ భట్, కాలేజీ డీన్ డా.ఆల్ఫ్రెడ్ ఆగస్తిన్, అపోలో కాలేజీ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ నరేష్ రెడ్డి, రిజిస్ట్రార్ పోతరాజు, ఈస్ట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రావు, తాలూకా ఎస్.ఐ ఉమా మహేశ్వర రెడ్డి మరియు కాలేజీ సిబ్బంది పాల్గొన్నారు.

## జనం మెచ్చిన నాయకుడికి పుట్టినరోజు వేడుకలు ....

పత్తికొండ (సూర్య వాస్తవం ):
పట్టికొండలో మంగళవారం నాడు వైసిపి నేత పోచంరెడ్డి మురళీధర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా యువ



నాయకుడు అజ్మతుల్ల ఖాన్ మురళీధర్ రెడ్డి కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం స్థానిక ఎస్సీ కాలని లో కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో యువ నాయకుడు అజ్మాతుల్ల ఖాన్ మాట్లాడుతూ.....పత్తికొండ అభివృద్ధికి మురళీధర్ రెడ్డి తన వంతు సేవలు మరువలేనివని పేర్కొన్నారు. జిల్లావ్యాప్తంగా ప్రజాభిమానం చూరగొన్న నేతగా అన్ని వర్గాల ప్రజల మన్ననలు పొందుతున్నారన్నారు. వారి పుట్టిన రోజు ను జిల్లా వ్యాప్తంగా పండుగల అభిమానులు జరుపుకోవడమే అందుకు నిదర్శనమని ఆయన కొనియాడారు.

## శ్రీశైలం గేట్లు మూసివేత ..

నంద్యాల (సూర్య వాస్తవం):
శ్రీశైలం ప్రాజెక్టు జలాశయం గెట్లన్ని మూసివేయడంతో ఒక్కసారిగా మత్స్యకారులు చేపలు పట్టేందుకు పడవల తో ప్రాజెక్టు లోపలికి రావటంతో సందర్శకులు ఆహ్లాదకరంగా చూడటం కనిపించింది.మత్స్యకారులు చిన్న చిన్న పడవలు వేసుకొని నదిపై గుంపులు గుంపులుగా చేపల వేటకు



వస్తున్న వారిని చూసి యాత్రికులు మంత్రముగ్ధులవుతున్నారు. గత కొన్ని రోజులుగా భారీగా వరద ప్రవాహం రావడంతో జలాశయం గేట్లు ఎత్తి నీటిని కిందకి వదిలిన అధికారులు జూరాల నారాయణపూర్ నుంచి వరద ప్రవాహం ఆగిపోవడంతో సోమవారం రాత్రికి గేట్లన్నీ పూర్తిగా బంద్ చేశారు.

## హర్ ఘర్ తిరంగ కార్యక్రమంలో భాగంగా బైక్ ర్యాలీ

పత్తికొండ టౌన్ ( సూర్య వాస్తవం):
హర్ ఘర్ తిరంగ కార్యక్రమంలో భాగంగా పత్తికొండ వ్యవసాయ మార్కెట్



యార్డ్ వద్ద నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోవర్ధన్ నాయుడు మాట్లాడుతూ... బైక్ ర్యాలీ విజయవంతం చేయడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ ప్రజలు, విద్యార్థి నాయకులు, వివిధ పార్టీల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## 16 నుంచి సెప్టెంబర్ 21 వరకు రెవెన్యూ గ్రామ సదస్సులు

లక్కిరెడ్డిపల్లి సూర్య వాస్తవం (అన్నమయ్య జిల్లా)
ఈనెల 16 నుంచి సెప్టెంబర్ నెల 21వ తేదీ వరకు రెవెన్యూ గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు ఇన్చార్జి తహసిల్దార్ రెడ్డన్న తెలిపారు.మంగళవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సిబ్బందికి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో రెవెన్యూ సదస్సు నిర్వహించే ముందు రోజు గ్రామంలో దండోర వేయించి సభలు నిర్వహించాలన్నారు.ఫ్రీ హోల్డ్ 22 ఏ భూముల వివరాలు



పరిష్కరించాలన్నారు.గ్రామ సభలో వచ్చిన ఫిర్యాదులను సదస్సులో సమస్యల పరిష్కారం అయ్యేటట్లు చూడాలన్నారు.ఫ్రీ హోల్డ్ భూములు కొన్నవారు, విక్రయించిన వారి రిజిస్ట్రేషన్ వివరాలు పక్కాగా ఉండాలన్నారు.అలాగే చుక్కల భూములు వివరాలు సర్వే నంబర్లను పరిశీలించి సమస్యలను పరిష్కరించాలన్నారు.16న గుడ్లవారిపల్లె, 20న దప్పేపల్లి, 23న కుర్నూతల, 27న పందిళ్ళ పల్లె, 30 న లక్కిరెడ్డిపల్లి, సెప్టెంబర్ 3న ఎర్రగుడి,5న మద్దిరేవుల,10న కాకులారం,13వ తేదీ అనంతపురం,17వ తేదీ దిన్నెపాడు, నరహరి బట్లపల్లె, 21వ తేదీ సోంబట్లపల్లె గ్రామాలలో రెవెన్యూ గ్రామ సభలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ చక్రే నాయక్, సబ్ రిజిస్టర్ రామాంజనేయులు,ఎంపీడీవో వెంకటరామిరెడ్డి, సూపరిడెంట్ రాజశేఖర్, టిడిపి మండల నాయకులు మాజీ ఎంపీటీసీ మదన్మోహన్,ఆరిఫుల్ల, ఆంజనేయులు, ఆర్ఐ సమ్మత్ ఖాన్, మండల సర్వేయర్ కరీముల్లా, వీఆర్వోలు మరియు సిబ్బంది పాల్గొన్నారు

# అంగనవాడీ.... ఇదేమి దోపిడీ

### పిల్లలు, గర్భవతులు, బాలింతలకు ఇచ్చే పోషకాహారం ప్రక్కదారి

### సెంటర్ కు రాకున్నా హాజరు

ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం): అంగనవాడీ.... ఇదేమి దోపిడీ ఇది ప్రస్తుతం ప్రొద్దుటూరు లోని పలు అంగన్వాడీ సెంటర్ల పరిధిలో ప్రజలు, లబ్ధిదారుల నుండి వెల్లువవుతున్న ఆవేదన. పిల్లలు, గర్భవతులు, బాలింతలకు ఇచ్చే పోషకాహారం ప్రక్కదారి పట్టిస్తున్నారనేది బాధితుల మాట. సెంటర్ కు రాని వారికీ పలువురు కార్యకర్తలు హాజరు వేస్తున్నారని



వాదన. పూర్తి వివరాల్లోకెళితే.... ప్రొద్దుటూరు పట్టణం జిల్లా కేంద్రమైన కడప పట్టణం తర్వాత పెద్ద పట్టణం. ఈ పట్టణంలో అర్బన్ సిడిపిఓ పరిధిలో 194 అంగన్వాడీ సెంటర్లు వున్నాయి. కాగా ఆ సెంటర్లకు చెందిన పలువురు కార్యకర్తలు, ఆయాలు చేతివాటం ప్రదర్శిస్తూ... నిజాయితీగా వుండే చాలా మంది అంగన్వాడీ కార్యకర్తలకు కూడా చెడ్డ పేరు వచ్చేలా చేస్తున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. పట్టణంలో పలువురు అంగన్వాడీ కార్యకర్తలు ప్రభుత్వం నుండి ప్రీ స్కూల్ విద్యార్థులకు, బాలింతలకు, గర్భవతులకు వచ్చే బాలామృతం, పాలు, గుడ్లు, తదితర పదార్థాలను అసలైన లబ్ధిదారులు అందుబాటులో లేని పక్షంలో కూడా వారికి అందించినట్లు రికార్డులలో చూపిస్తున్నారు. గర్భవతులు, బాలింతల ఆరోగ్యం, పిల్లల శారీరక ఎదుగుదల కోసం అందించే ఈ పదార్థాలను కూడా అందుబాటులో లేని వారి పేర్లపై వారి కుటుంబ సభ్యులకు అందించామని చెబుతూ ప్రక్కదారి పట్టిస్తున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు. కానీ అవి మాత్రం చేరాల్సిన వారికి ఎంతమాత్రం అందడం లేదని ప్రజల వాదన. ఈ తరుణంలో అసలు ఈ నకిలీ లబ్ధిదారుల పేర్లతో సెంటర్ దాటుతున్న పదార్థాలు ఎక్కడికి చేరుతున్నయనేది మాత్రం ఇలా దోపిడీకి పాల్పడే అంగన్వాడీ కార్యకర్తలకు, ఆయా లకే తెలియాలని ప్రజలు పేర్కొనడం గమనార్హం. ఇదంతా నాణేనికి ఒకవైపు ఐతే మరో వైపు ఆన్లైన్ హాజరు అంటూనే నెలలో కొన్ని రోజులలో అసలు విద్యార్థులు సెంటర్ కి రాకున్నా కూడా హాజరు వేస్తున్నారు. ఈ విధంగా దర్శనమిచ్చే పిల్లలకు మెనూ ప్రకారం ఆ రోజు మధ్యాహ్నం అందించాల్సిన ఆహారం, గుడ్డు, చిక్కీ వంటి పదార్థాలు ఏమవుతున్నాయో ప్రశ్నార్థకంగా మారింది. అంతేకాక ఈ విషయాలపై ప్రశ్నించేందుకు సెంటర్ల వద్దకు ఎవరైనా వెళితే వారినే ఈ అంగన్వాడీ కార్యకర్తలు ఎదురు ప్రశ్నించడం, ఉన్నతాధికారులు కూడా ప్రశ్నించడానికి వచ్చే వారికి సహకరించకూడదనే సంకేతాలు ఇవ్వడం, అసలు ఎటువంటి సంబంధం లేని మరో కార్యకర్త ఇలా అవినీతికి పాల్పడే అంగన్వాడీ కార్యకర్తల తరపున వకాల్తా పుచ్చుకొని మాట్లాడటానికి రావడం చూస్తే పలు అనుమానాలకు తావిస్తోందని అలా వెళ్లిన ప్రజలు పేర్కొంటున్నారు.

**సంబంధిత సూపర్ వైజర్ ద్వారా సమాచారం సేకరిస్తా : సిడిపిఓ హైమావతి**

కాగా ఈ విషయమై సూర్య వాస్తవం ప్రతినిధి ప్రొద్దుటూరు అర్బన్ సిడిపిఓ హైమావతి ని ఫోన్ ద్వారా సంప్రదించగా ఈ విషయమై తాను సంబంధింత సూపర్ వైజర్ ద్వారా సమాచారం సేకరించి విచారణ చేస్తామంటూ దాట వేయడం కొస మెరుపు.

# 77వ స్వాతంత్ర దినోత్సవ ర్యాలీ

**ఆజాదిక అమృత మహోత్సవ స్వాతంత్ర సమరయోధులను స్మరించుకుంటూ ర్యాలీ చేపట్టిను**
**వైస్ ప్రిన్సిపల్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ భూమిరెడ్డి రవి కళ్యాణ్**
**ప్రజల హృదయాలలో దేశభక్తి భావాన్ని ప్రేరేపించడం**
**హర్ ఘర్ తిరంగహర్ప్రతి భారతీయుడిని తమ ఇళ్లలోకి తిరంగను తీసుకురావాలి**
**భారత జాతీయ జెండా కేవలం చిహ్నం మాత్రమే కాదు, మన సామూహిక అహంకారం, ఐక్యతకు లోతైన ప్రాతినిధ్యం**
**హర్ ఘర్ తిరంగహకార్యక్రమం ప్రతి పౌరునిలో దేశభక్తి యొక్క లోతైన భావాన్ని రగిలించాలి**
**మన దేశం కోసం ధైర్యంగా పోరాడిన స్వాతంత్ర్య సమరయోధులకు కృతజ్ఞతలు**
**భారతదేశ స్వాతంత్ర్య పోరాట జ్ఞాపకాలను కాపాడుకోవడం మరో తరానికి తెలుగు పాఠ్యపుస్తకాలలో నా దేశ గొప్పతనం నా జాతి గౌరవం కనపడాలి**

మైదుకూరు సూర్య వాస్తవం
మైదుకూరు లోని వనిపెట్ రోడ్లో ఉన్నటువంటి శ్రీ బాల శివ యోగేంద్ర మహారాజు డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఎస్ బి సురేష్ బాబు, వైస్ ప్రిన్సిపల్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ భూమిరెడ్డి రవి కళ్యాణ్ ఆధ్వర్యంలో 77వ స్వాతంత్ర దినోత్సవంలో భాగంగా ఆజాదిక అమృత మహోత్సవ కార్యక్రమాన్ని స్వాతంత్ర సమరయోధులను స్మరించుకుంటూ వారి బ్యానర్




తో మైదుకూరులో ర్యాలీ చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ బిజెపి మైదుకూరు నియోజకవర్గం కన్వీనర్ మాచనూరు సుబ్బరాయుడు పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ భూమిరెడ్డి రవి కళ్యాణ్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాలనలో దేశ అభివృద్ధి ఉన్నతమైన స్థానంలో ఉందని విజయవంతమైన చంద్రయాన్ 3, ఐపీఎల్ వరల్డ్ కప్ భారతీయుల, కట్టుదిడ్డమైన బలగాలతో శత్రు సైన్యాన్ని ఎదిరించటానికి కంచుకోటల ఇండియన్ ఆర్మీ జవాన్లకు ఆయుధ సామాగ్రి పటిష్టంగా ఉందని, గగనయాన్, అగ్నిపత్, నీటి యుద్ధ విమానాలు, అతివేగమంతమైన రైలు ప్రయాణాలు యోగ మరియు ప్రపంచ స్థాయిలో ఖ్యాతిని పెంచిన ఫ్రీడమ్ ఫైటర్స్ మూవీస్ వంటి కార్యక్రమాలు జాతీయతను గౌరవించదగ్గ విధంగా ఉందని హర్ ఘర్ తిరంగ' అనేది ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ ఆధ్వర్యంలో తిరంగాను ఇంటికి తీసుకురావడానికి ప్రజలను ప్రోత్సహించడానికి మరియు భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన 76వ సంవత్సరాన్ని పురస్కరించుకుని దానిని ఎగురవేయడానికి ప్రచారం చేయబడింది. జెండాతో మా సంబంధం ఎల్లప్పుడూ వ్యక్తిగతం కంటే అధికారికంగా మరియు సంస్థాగతంగా ఉంటుంది. స్వాతంత్ర్యం పొందిన 76వ సంవత్సరంలో ఒక దేశంగా సమిష్టిగా జెండాను ఇంటికి తీసుకురావడం తిరంగాతో వ్యక్తిగత సంబంధానికి సంబంధించిన చర్యకు ప్రతీకగా మాత్రమే కాకుండా దేశ నిర్మాణం పట్ల మన నిబద్ధతకు స్వరూపులుగా కూడా మారుతుంది. ప్రజల హృదయాలలో దేశభక్తి భావాన్ని ప్రేరేపించడం మరియు భారత జాతీయ జెండా గురించి అవగాహన కల్పించడం ఈ చొరవ వెనుక ఉన్న ఆలోచన హర్ ఘర్హతిరంగా ప్రచారం గురించి "హహర్ ఘర్ తిరంగహ ప్రతి భారతీయుడిని తమ ఇళ్లలోకి తిరంగను తీసుకురావాలని మరియు మన దేశ స్వాతంత్ర్య వేడుకలను సగర్వంగా ఎగురవేయమని ఆహ్వానిస్తుంది. భారత జాతీయ జెండా కేవలం చిహ్నం మాత్రమే కాదు, మన సామూహిక అహంకారం మరియు ఐక్యతకు లోతైన ప్రాతినిధ్యం. చారిత్రాత్మకంగా, జెండాతో మా సంబంధం తరచుగా అధికారికంగా మరియు దూరంగా ఉంటుంది, కానీ ఈ ప్రచారం దానిని లోతైన వ్యక్తిగత మరియు హృదయపూర్వక కనెక్షన్గా మార్చడానికి ప్రయత్నిస్తుంది.హర్ ఘర్



తిరంగహకార్యక్రమం ప్రతి పౌరునిలో దేశభక్తి యొక్క లోతైన భావాన్ని రగిలించడానికి మరియు మన జాతీయ జెండా యొక్క ప్రాముఖ్యతపై మరింత అవగాహనను పెంపొందించడానికి కృషిచేస్తుంది.ఈస్ఫూర్తితో మన గవర్నమెంట్,సహకారంతోహసాంస్కృతిక మంత్రిత్వ శాఖహభారతదేశ గౌరవనీయమైన జాతీయ జెండా, మన ప్రియమైన తిరంగా గురించి అవగాహన కల్పించడానికి చొరవ తీసుకుంటోంది.

**హర్ ఘర్ తిరంగా' యాక్షన్!**

హర్ ఘర్ తిరంగా' ప్రచారం ప్రజా ఉద్యమంగా మారింది, ఇందులో అందరూ ఐక్యంగా కలిసి జాతీయ జెండాను ప్రదర్శిస్తారు. గ్రామాల నుండి నగరాల వరకు, దేశం నలుమూలల నుండి ప్రజలు తిరంగా ఎగురవేస్తున్నారు మరియు మన దేశం కోసం ధైర్యంగా పోరాడిన స్వాతంత్ర్య సమరయోధులకు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఈ ప్రచారం ముఖ్యంగా యువత మరియు పిల్లలను ప్రభావితం చేసింది మరియు భారతదేశ స్వాతంత్ర్య పోరాట జ్ఞాపకాలను కాపాడుకోవడానికి వారిని ప్రోత్సహించింది.

అన్ని వేడుకల మధ్య, భారతదేశం మళ్లీ ఒక మైలురాయిని సాధించింది మరియుహచండీగఢ్లోని క్రికెట్ స్టేడియంలోహజెండా ఊపడం యొక్క అతిపెద్ద మానవ చిత్రంగా గిన్నిస్,ప్రపంచరికార్డునుహసృష్టించింది. భిన్నత్వంలో భారతదేశం ఏకత్వం అనే స్ఫూర్తి ఈ ప్రచారం ద్వారా విస్తరించబడింది. దేశవ్యాప్తంగా మరియు విదేశాలలో జరుపుకుంటున్న 'హర్ ఘర్ తిరంగ' ప్రచారానికి సంబంధించిన సంగ్రహావలోకనాలు ఎన్నో మన ముందు కదులుతూనే ఉన్నాయి స్వాతంత్ర సమయోధులను నిరంతరం దృష్టిలో ఉంచుకోవాలని తెలుపుతూ ర్యాలీ చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## కోమటివానిచెరువులో పేరుకుపోయిన వ్యర్థాలు తొలగింపు

### పనులను పర్యవేక్షించిన ఎమ్మెల్యే

మదనపల్లె క్రైమ్ సూర్య వాస్తవం న్యూస్ :
పట్టణ నడిబొడ్డులో ఉన్న కోమటివానిచెరువులో గత కొంతకాలంగా పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించే పనులను మంగళవారం మున్సిపల్



కమిషనర్ కె.ప్రమీల ఆధ్వర్యంలో కార్మికులు చేపట్టారు. గత రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాల కారణంగా పట్టణంలోని చెత్తాచెదారం పెద్దెత్తున చెరువులోకి చేరుకుంది. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే షాజహాన్ బాషా వెంటనే వ్యర్థాలను తొలగించేలా మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అంతేకాకుండా స్వయంగా కోమటివానిచెరువు వద్దకు చేరుకొని వ్యర్థాల తొలగింపు పనులను పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మురుగునీటి కాలువల ద్వారా కోమటివానిచెరువుకు వ్యర్థాలు భారీగా చేరాయన్నారు.దీంతో ఈ పరిసర ప్రాంతాలు దుర్గంధం వెదజల్లి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, సత్వరమే వ్యర్థపదార్థాలను జెసిబిలు, ట్రాక్టర్ల సాయంతో తొలగించే చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. త్వరలోనే చెరువు సుందరీకరణకు శ్రీకారం చుడతామన్నారు. పట్టణ ప్రజల శ్రేయస్సు లక్ష్యంగా పనిచేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. దీనిపై మదనపల్లి టౌన్



అపెక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు గొల్లపూడి తిరుపతిరావు హర్షం వ్యక్తం చేశారు. గతంలో ఈ అంశాన్ని మున్సిపల్ అధికారులు దృష్టికి తీసుకెళ్లిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఖాజా బీ, యువ నాయకులు జునైద్ అక్బరీ, నాగూర్ వలి, నవీన్ చౌదరి, గంగారపు రామ్మూర్తి నాయుడు, రాటకొండ శ్రీనివాసులు నాయుడు, రైస్ మిల్ శశి, బీదం గురునాథ్ యాదవ్, జెసిబి వేణు, బాలమాలి శేఖర్, మడితం రమణ, మంజు మరియు సచివాలయ అడ్మిన్లు, శానిటేషన్ సెక్రటరీలు పాల్గొన్నారు.

## జెఎం తండా లో ఆర్డీఓ ఆకస్మిక.. తనిఖీ

పత్తికొండ టౌన్,( సూర్య వాస్తవం):
ఆర్డిఓ రామలక్ష్మి పత్తికొండ మండలం లోని జయం తండా గ్రామంలోని ప్రభుత్వ ఎలిమెంటరీ పాఠశాలలో ఆకస్మిక తనిఖీ చేశారు. ఆర్డీవో రామలక్ష్మి విద్యార్థుల నుండి ఉపాధ్యాయుల యొక్క స్థితిగతులను మధ్యాహ్న భోజనంలో భోజనమును తగిన రుచికరంగా చేస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.ఉపాధ్యాయు




లు విద్యాబోధన ఎలా చేస్తున్నారు అని ఆరా తీశారు. విద్యార్థుల ప్రతిభను పరీక్షించి వారి ప్రతిభను బోర్డు మీద లిఖించి వారి ప్రతిభను గుర్తించారు. ఆర్డీవో రామలక్ష్మి విద్యార్థులకు ఉపాధ్యాయులు బోధన ఏ పద్ధతిలో ఎలా చేస్తున్నారో సక్రమంగా అన్ని వసతులు సమకూరుస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అలాగే ఉపాధ్యాయులకు మీకు ఏమైనా సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకురావాలని ఆమె ఉపాధ్యాయులను కోరారు. ఆర్డిఓ రామలక్ష్మి విద్యార్థుల యొక్క మౌలిక వసతుల గురించి వారికి కావలసినటువంటి ఇతర సదుపాయాల గురించి విద్యార్థులకు మరియు ఉపాధ్యాయులకు తన వంతుగా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని ఆర్డీవో రామలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగినది.

## ఉడికి ఉడకని అన్నం పెట్టి పిల్లల కడుపులు కొడతారా

లక్కిరెడ్డిపల్లి సూర్య వాస్తవం (అన్నమయ్య జిల్లా)
పిల్లలు ఆరోగ్యకరంగా ఉంటే బాగా చదువుకుంటారు అని ఉడికి ఉడకని అన్నం పెట్టి పిల్లల కడుపులు కొడతారా అని ఏపీ దళిత వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు లక్కిరెడ్డిపల్లి ఓబులేసు తెలిపారు.రెండు రోజులుగా లక్కిరెడ్డిపల్లి అంబేద్కర్ బాలికల



గురుకుల పాఠశాలలో ఉడికి ఉడకని అన్నం పిల్లలకు పెడుతున్నారని ఓ విద్యార్థి తండ్రి సోషల్ మీడియాలో పెట్టిన వీడియో వైరల్ అయింది.ఈ సందర్భంగా మంగళవారం ఓబులేసు పాఠశాలలో పర్యవేక్షణ చేసి మధ్యాహ్న భోజనం పథకాన్ని ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ అంబేద్కర్ గురుకులంలో 450 మంది ఆడపిల్లలకు ఉడికి ఉడకని అన్నం పెడుతున్నారని పిల్లలు ఎవరికీ చెప్పలేక అలాగే ఆ అన్నం తినడం వలన ఆసుపత్రి పాలవుతున్నారనీ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.పిల్లలు తమ తల్లిదండ్రులకు చెబితే టీసీలు ఇచ్చి ఇంటికి పంపిస్తామని ఉపాధ్యాయులు పిల్లలను భయపెడుతున్నారని ఆయన అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న మెనూ ప్రకారం పిల్లలకు భోజనాలు అందించడం లేదని ప్రభుత్వాధికారులు అంబేద్కర్ గురుకుల పాఠశాలను సందర్శించి ఇక్కడ జరుగుతున్న పరిస్థితులను గమనించి పిల్లలకు న్యాయం చేయాలని ఆయన అధికారులను కోరారు. అంతేకాకుండా ఈ వసతి గృహంలో మంచినీరు లేక పిల్లలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం ఇచ్చిన మినరల్ వాటర్ పరికరం చెడిపోయి ఏళ్లు గడుస్తున్న అధికారులు పట్టించుకోవడంలేదని,నీటిలో ఫ్లోరైడ్ ఉందని పాఠశాల సిబ్బందికి తెలిపిన ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లలేదని తెలిపారు. ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు లక్కిరెడ్డిపల్లి అంబేద్కర్ బాలికల వసతి గృహాన్ని సందర్శించి బాలికలకు న్యాయం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల దళిత వేదిక అధ్యక్షుడు నర్సింహులు, కార్యదర్శి వెంకటేషు, తదితరులు పాల్గొన్నారు.

## పరుగు పందెంలో సత్తా చాటిన విద్యార్థులు

మదనపల్లె క్రైమ్ సూర్య వాస్తవం న్యూస్
మదనపల్లి మండలం వలసపల్లి జవహర్ నవోదయలో ఆగస్టు 12 నుండి జరుగుతున్న రీజనల్ స్థాయి అథ్లెటిక్ మీట్ లో భాగంగా రెండవ రోజు మంగళవారం




అథ్లెటిక్ పోటీల లో భాగంగా 3000 మీటర్ల పరుగుల పందేన్ని ప్రిన్సిపాల్ గోవింద్ రావ్ స్టార్టర్ పిస్టల్ పేల్చి ప్రారంభించారు. అథ్లెట్లు ఉత్సాహంగా పాల్గొని వాళ్ళ నైపుణ్యతను ప్రదర్శించారు. హై జంప్, 600, 800, 1500, 3000 మీటర్ల పరుగు పందెంలో పోటీ పడి సత్తా చాటారు. గెలుపొందిన విద్యార్థులకు మెడల్స్ అందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ టి. వేలాయుధన్, క్రీడా ఉపాధ్యాయులు జి. సురేంద్ర రెడ్డి, హెచ్. కొటాయి, అధ్యాపక అధ్యపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## అతిగా మద్యం తాగి వ్యక్తి మృతి

మదనపల్లె క్రైమ్ సూర్యా వాస్తవం న్యూస్ :
అతిగా మద్యం తాగి గాలివీడు మండల వాసి మదనపల్లిలో మృతి చెందాడు. టూ టౌన్ పోలీసుల కథనం మేరకు.. గాలివీడు మండలం, అరవీడు పంచాయితీ, కుమరయ్యగారి పల్లికి చెందిన ప్రభాకర్ 42 బెంగుళూరులోని కంపెనీలో పని చేస్తాడు. ఈ క్రమంలో రాత్రి మదనపల్లి కు వచ్చిన ప్రభాకర్ అతిగా మద్యం తాగి ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ వెనక చనిపోయి పడి ఉండడాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలాన్ని పరిశీలించిన పోలీసులు మృతదేహానికి పశ్చిమ నిర్వహించి పోస్టుమార్టం కోసం జిల్లా ఆస్పత్రి మార్చువీకి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



## దవ్వూరు ఎంపీడీవో గా శివప్రసాద్



దువ్వూరు, సూర్య వాస్తవం : దువ్వూరు ఎంపీడీవో గా శివప్రసాద్ బాధ్యతలు చేపట్టారు. సోమవారం మధ్యాహ్నం జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎంపీడీవో గా దువ్వూరులో ఈవోపీఆర్డిగా పని చేస్తున్న శివప్రసాద్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తానని మండలంలోని పంచాయతీలో సమస్యలను పరిష్కరించేందుకు కార్యదర్శులతో కలిసి పనిచేస్తానని ఆయన తెలిపారు.

## హర్ ఘర్ తిరంగా" కార్యక్రమంలో భాగంగా 100 మీటర్ల జాతీయ జెండాతో ఘనంగా ర్యాలి

అన్నమయ్య జిల్లా సూర్య వాస్తవం

"హర్ ఘర్ తిరంగా" కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఉదయం రాయచోటిలో జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో 100 మీటర్ల జాతీయ జెండాతో ర్యాలీని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, రాయచోటి కలెక్టరేట్ ఆవరణంలో డిఆర్ఓ



సత్యనారాయణ రావు, రాయచోటి ఆర్డిఓ రంగస్వామి, జిల్లా పర్యాటక శాఖ అధికారి నాగభూషణం, డీఈవో శివ ప్రకాష్ రెడ్డి, డిఎస్పి రామచంద్ర రావు, డిఎఫ్ఓ అనిల్ కుమార్ లతో కలిసి ప్రారంభించారు. ఈ ర్యాలీని కలెక్టరేట్ నుంచి అన్నమయ్య సర్కిల్ మీదుగా మాసాపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వరకు నిర్వహించారు. ఈ ర్యాలీలో శ్రీ చైతన్య హై స్కూల్, రాజు హై స్కూల్, గిరిజన పాఠశాల, సాయి హై స్కూల్, సాయి ఇంజనీరింగ్ కళాశాల, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, తదితర విద్యాసంస్థల నుంచి సుమారు 2000 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చివరిగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దగ్గర, కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులతో హర్ ఘర్ తిరంగా ప్రతిజ్ఞను("త్రివర్ణ పతాకాన్ని ఎగరవేస్తామని, స్వాతంత్ర సమరయోధుల స్ఫూర్తిని గౌరవిస్తామని, భారతదేశ అభివృద్ధి మరియు పురోగతికి అంకితం అవుతామని") జిల్లా పర్యాటక శాఖ అధికారి నాగభూషణం ప్రతిజ్ఞ చేయించి కార్యక్రమాన్ని ముగించారు.

## అగ్రి ల్యాబ్ ను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి, చంద్ర నాయక్,

అన్నమయ్య జిల్లా (రైల్వే కోడూరు సూర్య వాస్తవం)

రైల్వే కోడూరు పట్టణంలోని ఎంపీడీవో ప్రాంగణంలో ఉన్న వ్యవసాయ పరిశోధన ల్యాబ్ ను జిల్లా వ్యవసాయ సంచాలకులు చంద్ర నాయక్ పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక ల్యాబ్ నందు పనితీరు ఎలా ఉన్నది ప్రయోగశాల పరిస్థితులు ను ఆయన క్షుణ్ణంగా వాకబ్ చేశారు. ముఖ్యంగా



రైతుల సమస్యలను ల్యాబ్ నందు క్షుణ్ణంగా పరిశీలించి వారికి అవసరమైన అందించాలని ఆయన ఆదేశించారు. ముఖ్యంగా రైల్వే కోడూరు పసిడి పంటలకు ప్రసిద్ధి చెందిందని ,ముఖ్యంగా ఆదర్శవంతమైన రైతులు అన్నిటికీ అందుబాటులో ఉండి రైతులను రాజులుగా చేయాలని ఆయన కోరారు. అదేవిధంగా మైసూరు వారి పల్లె నందు మామిడి తోటలోని పలు రకాల పంటల పనితీరును అడిగి తెలుసుకుని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రైల్వేకోడూరు వ్యవసాయ సహాయ సంచాలకులు కవిత, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హత ఉన్న రైతు డ్రిప్ లేదా స్పింక్లర్ లను దరఖాస్తు చేసుకోవాలి

**రైతులకు డ్రిప్, స్ప్రింక్లర్ పైన అవగాహన**

**ఏపీఎంఐపీ జిల్లా అనుసంధాన అధికారి ప్రగతి**

సిద్దవటం సూర్యవాస్తవం

ప్రతి ఒక్క అర్హత ఉన్న రైతు డ్రిప్ లేదా స్పింక్లర్ లను దరఖాస్తు చేసుకోవాలని ఏపీఎంఐపీ జిల్లా అనుసంధాన అధికారి ప్రగతి తెలిపారు. మంగళవారం ఏపీఎంఐపీ ఆధ్వర్యంలో సిద్ధవటం మండలంలోని పెద్దపల్లి రైతు సేవ కేంద్రం పరిధిలోని పేరయ్యగారిపల్లె మరియు శివునిపల్లె గ్రామం లో డ్రిప్, స్ప్రింక్లర్



పైన అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా రైతులకు డ్రిప్ రిజిస్ట్రేషన్ చేయటమే కాకుండా వాటికి సంబంధించిన విషయాలను విపులంగా వివరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 5 ఎకరా లోపు ఉన్న రైతులకు 90% సబ్సిడీ మరియు 5-10 ఎకరా ఉన్న రైతులకు 70% సబ్సిడీ ద్వారా రైతులకు డ్రిప్ అందజేయడం జరుగుతుందన్నారు. ఈ పద్ధతిలో దాదాపుగా 90-95% నీటిని ఆదా చేయటం జరగడమే కాకుండ నీటిని వేరు వ్యవస్థకు నేరుగా అందజేయడం జరగడం వలన మొక్క అభివృద్ధికి ఎంతగానో తోడ్పడుతుందన్నారు. అంతే కాకుండా 7 సంవత్సరాల క్రితం తీసుకున్న రైతులు కూడా ఈ పథకానికి అర్హులు అవుతారని తెలియజేశామన్నారు. కావున రైతులందరూ ఈ అవకాశాన్ని కచ్చితంగా వారి పరిధిలోని రైతు సేవ కేంద్రం ద్వారా వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సేవ కేంద్రం ప్రతినిధి ప్రేమ్ సందీప్, డ్రిప్ కంపెనీ ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## 100 అడుగుల భారీ జాతీయ జెండాతో తిరంగా ర్యాలీ

### పోతుగుంట రమేష్ నాయుడు

రాజంపేట సూర్య వాస్తవం

అన్నమయ్య జిల్లా రాజంపేటలో స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ముందస్తుగా 100 అడుగుల జాతీయ జెండాతో తిరంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీ గాంధీ విగ్రహం దగ్గర నుండి పాత పోలీస్ లైన్ ఆర్ఎస్ రోడ్ పాత బస్టాండ్ మెయిన్ రోడ్డు శివాలయం అమ్మవారి శాల మీదగా బంద్రాల వీధి గుండా తిరిగి గాంధీ విగ్రహం దగ్గర వరకు నువ్వు వెన్నెల జెండాల చేతబట్టి వంద అడుగుల జాతీయ జెండాను ప్రదర్శిస్తూ ప్రతి ఇంటి పైన జాతీయ జెండాను ఎగరవేయాలని సంకల్పంతో నరేంద్ర మోడీ పిలుపుమేరకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇన్చార్జ్ పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ హార్ ఘర్ తిరంగా ప్రతి ఇంటి పైన జాతీయ జెండాను ఎగరవేసుకోవాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని వారన్నారు దేశం కోసం అనేకమంది బలిదానం అయినారని వారందరిని స్మరించుకుంటూ మనందరం కూడా మన ఇంటి పైన జాతీయ జెండాను ఎగరేసి దానిని సెల్ఫీ తీసుకొని సోషల్ మీడియా మాధ్యమంలో పెట్టాలని ప్రతి ఒక్కరు కూడా జాతీయ జెండా పట్ల గౌరవాన్ని విశ్వాసాన్ని ఉంచాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మధ్య రాష్ట్ర అధికా ర ప్రతినిధి పట్టు పోగుల ఆదినారాయణ బిజెపి పట్టణ అధ్యక్షులు గుణ వర్మ బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈ పాపయ్య బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పీ సూర్యచంద్ర బీజేవైఎం మండల అధ్యక్షులు పత్తిపాటి నవీన్ కుమార్ బిజెపి నాయకులకు హిమగిరి యాదవ్ బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి బి.వి రమణ మరియు జీకే నాగరాజు బిజెపి పట్టణ కార్యదర్శి




పెనుగొండ రమణ కిసాన్ మోర్చా మాజీ జిల్లా అధ్యక్షులు కంబాల శ్రీనివాసులు బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు భవిశెట్టి రెడ్డయ్య లయన్స్ క్లబ్ నాయకులు లయన్స్ క్లబ్ నాయకులు షేక్ అబ్దుల్లా ఏ వెంకటసుబ్బయ్య నాయుడు సంగరాజు నరసింహరాజు విహెచ్పి నాయకులు శ్రీనివాస్ నాయుడు ఏబీవీపీ నాయకులు హర్షవర్ధన్ బీజేవైఎం నాయకులు చంద్ర సూరి బలరాం తదితరులు పాల్గొన్నారు

## జిల్లా ప్రభుత్వాసుపత్రిలో ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ

ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):

స్థానిక జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని మంగళవారం ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రిలోని పలు విభాగాలలో రోగులను కలసి వైద్య సౌకర్యాల గురించి



అడిగి తెలుసుకున్నారు. సిటీ స్కాన్ విభాగాలను తనిఖీ చేశారు. వైద్య పరీక్షలకు వచ్చే ప్రజలకు అందుబాటులో ఉండాలని ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలిగించద్దని తెలిపారు. ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా వుంచడంతో పాటు, మందులు అందుబాటులో వుంచుకోవాలని వివరించారు. ఈ ర్యవేక్షణలో ఆసుపత్రి సూపరిండెంట్ వైద్యాధికారి ఆనంద్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఆహారపు అలవాట్లే క్యాన్సర్ కు ప్రధాన కారణం

కడప బ్యూరో సూర్యవాస్తవం

మరణాలకు కారణమవుతున్న వ్యాధులలో క్యాన్సర్ ఒకటి. అనారోగ్యకరమైన



జీవనశైలి, మన ఆహారపు అలవాట్లు క్యాన్సర్ కు ప్రధాన కారణంగా మారుతున్నాయి. ప్రస్తుతం క్యాన్సర్ బారిన పడుతున్న వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. ముఖ్యంగా ఆహారపు అలవాట్ల కారణంగానే క్యాన్సర్ అకస్మాత్తుగా పెరుగుతుందని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు వైద్యులు. శరీరం ఆరోగ్యంగా ఉండాలంటే సమతుల్యమైన ఆహారం తీసుకోవడం చాలా అవసరం. కూరగాయలు, పండ్లు ఎక్కువగా తీసుకోవాలి. అయితే మంచి ఆహారపు అలవాట్లు వదిలిపెట్టి తినకూడని ఆహారాలు ఎక్కువగా తింటున్నారు. ప్రస్తుతం మనం క్యాన్సర్ కారకమైన కొన్ని ఆహార పదార్థాల గురించి తెలుసుకుందాం. క్యాన్సర్ కారకమైన ఆహారాలలో ప్రాసెస్ చేసిన ఆహారాలు ఒకటి. ఇవి మనకు తెలియకుండానే మన శరీరంలో క్యాన్సర్ కారక కణాలను ప్రేరేపిస్తాయి. సరిగ్గా ఉడికించిన మాంసం శరీరానికి ఉపయోగకరంగా ఉంటుంది కానీ మాంసాన్ని ప్రాసెస్ చేసినప్పుడు అది శరీరానికి హానికరంగా మారుతుంది. అంతేకాదు ప్రాసెస్ చేసిన మాంసాన్ని ఎక్కువగా తినడం వల్ల క్యాన్సర్ బారిన పడే ప్రమాదం ఉంది. పెద్ద ప్రేగు క్యాన్సర్ వచ్చే ప్రమాదం కూడా ప్రాసెస్ చేసిన మాంసం తినడం వల్ల వస్తుంది. రెడ్ మీట్ ఎక్కువగా తినడం కూడా ఆరోగ్యానికి హానికరమని పరిశోధనలు చెబుతున్నాయి. అధిక ఉష్ణోగ్రతల వద్ద వండిన రెడ్ మీట్ తినడం, పెద్ద పేగు క్యాన్సర్ కు కారణం అవుతుంది. డీప్ ఫ్రైడ్ ఫుడ్స్ లో కార్సినో జెనిక్ కాంపౌండ్స్ ఉంటాయి. ఫలితంగా క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంది. అలాగే చక్కెర పానీయాలను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కూడా ఊబకాయం వచ్చే ప్రమాదం ఉంది. ఊబకాయం వివిధ రకాల క్యాన్సర్ల ప్రమాదాన్ని పెంచుతుంది. ఇక విపరీతమైన మద్యపానాన్ని సేవించడం కూడా క్యాన్సర్ కారకంగా మారుతుంది. దీనివల్ల అన్నవాహిక క్యాన్సర్, కాలేయం, బ్రెస్ట్ క్యాన్సర్ రావచ్చు. మైదాపిండి, ప్రాసెస్ చేసిన నూనెల వల్ల క్యాన్సర్ ప్రమాదం పెరుగుతుంది. ప్యాక్ చేసిన ఇన్స్టంట్ ఫుడ్స్ తో క్యాన్సర్ ప్రమాదం పెరుగుతుంది. సాధ్యమైనంతవరకు ఫాస్ట్ ఫుడ్ లోకి దూరంగా ఉండడం క్యాన్సర్ వ్యాధి నుంచి కాపాడు తుంది. కాబట్టి క్యాన్సర్ కారకాలైన ఈ ఆహారానికి దూరంగా ఉండడం మంచిది.

## ద్విచక్ర వాహనదారులు ఖచ్చితంగా హెల్మెట్ వాడాలి

### - ఎస్ ఐ వినోద్ కుమార్

దువ్వూరు, సూర్య వాస్తవం :

ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరూ కచ్చితంగా హెల్మెట్ ను ధరించాలని ఎస్ ఐ వినోద్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రమైన దువ్వూరులోని మూడు రోడ్ల కూడినందు వాహనాలను తనిఖీ నిర్వహించారు. వాహనదారులు కచ్చితంగా డ్రైవింగ్ లైసెన్స్, ఆర్ సి,



ఇన్స్యూరెన్స్ పత్రాలను కచ్చితంగా దగ్గర ఉంచుకోవాలని సూచించారు. మద్యం తాగి వాహనాలు నడపరాదు. తల్లిదండ్రులు చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదు. పత్రాలు లేని వాహనాలకు జీరిమానా విధించారు. ఫోర్ వీలర్స్ వాహనదారులు సీట్ బెల్ట్ ధరించాలని తెలిపారు. ఆటోలో ఎక్కువ మందిని ఎక్కించుకోరాదని తెలిపారు. ప్రతి వాహనదారుడు అన్ని పత్రాలను దగ్గర ఉంచుకోవాలని సూచించారు.

## హర్ ఘర్ తిరంగ 77వ స్వాతంత్ర దినోత్సవంలో భాగంగా

# జాతీయ జెండాలతో భారీ ర్యాలీ

డ క్టర్ బి.ఆర్ అంబేద్కర్, పొట్టి శ్రీరాములు విగ్రహాలకు పూలమాలవేసినివాళులర్పించినుమాచనూరు సుబ్బరాయుడు

మైదుకూరు సూర్య వాస్తవం

బిజెపి మైదుకూరు నియోజకవర్గ కన్వీనర్ మాచనూరు సుబ్బరాయుడు ఆధ్వర్యంలో మరవీరులను స్మరించుకుంటూ జాతీయ జెండాలతో భారీ ర్యాలీ



భారతీయ జనతా పార్టీ బిజెపి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి ఆదేశాల మేరకు 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా హర్ ఘర్ తిరంగ నినాదంతో జాతీయ జెండాలను పట్టుకొని భారతజాతి గర్వించదగ్గ స్వతంత్ర వీరులను స్మరించుకుంటూ మైదుకూరు లోని బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ర్యాలీగా శ్రీకృష్ణదేవరాల సర్కిల్ నుండి మార్కెట్లో ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాచనూరు సుబ్బరాయుడు మాట్లాడుతూ దేశంలో యువత ఐక్యమత్యభావనతో మెలగాలని దేశ సేవలో అందరూ భాగస్వామ్యం పొంది దేశ పౌరునిగా సమాజంలో జరుగుతున్న విచ్చిన్నమైన శక్తులను ఎదుర్కొని నిలబడాలని ప్రధాని నరేంద్ర మోడీ దేశ అభివృద్ధి బాటలో నడిపిస్తున్న ఆయన సేవలు మరువలేనివని మనమంతా అతని బాటలో నడవాలని స్వాతంత్ర పోరాటంలో వీర మరణం పొందిన అనేక మందిని మనం దృష్టిలో ఉంచుకోవాలని యువత దేశం వైపు అడుగులు వేయాలని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మైదుకూరు




ప్రవేట్ స్కూల్స్ ఇంటర్నెట్ డిగ్రీ కళాశాల విద్యార్థిని విద్యార్థులు పార్టీలకతీతంగా అందరూ ఒకటిగా దేశభక్తిని చాటడం జరిగింది.

## కడప నగరపాలక కమిషనర్ గా నందన్ బాధ్యతలు స్వీకరణ

కడప బ్యూరో సూర్యవాస్తవం

కడప నగరపాలక సంస్థ కమిషనర్ గా వై.ఓ నందన్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన కడప అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ(కూడా) వైస్ చైర్మన్ గా కూడా కొనసాగుతున్నారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం, శానిటేషన్, ప్రజారోగ్యం ప్రాధాన్య అంశాలుగా పని చేస్తానన్నారు. పబ్లిక్ రిలేటెడ్ సమస్యలపై పనిచేసి మేయర్, పాలకమండలి సహకారంతో నగరపాలక సంస్థ అభివృద్ధికి పాటుపడతారని తెలిపారు . నగరపాలక ఎస్ఈ రత్నాలు రాజు, సిటీ ప్లానర్ సూరజ్ కుమార్, మేనేజర్ వెంకట్రామిరెడ్డి, శానిటేషన్ సూపర్వైజర్లు, సిబ్బంది ఈ సందర్భంగా కమిషనర్ నందన్ కు పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.



## అగ్రి ల్యాబ్ ను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి, చంద్ర నాయక్,


అన్నమయ్య జిల్లా (రైల్వే కోడూరు సూర్య వాస్తవం)

రైల్వే కోడూరు పట్టణంలోని ఎంపీడీవో ప్రాంగణంలో ఉన్న వ్యవసాయ పరిశోధన ల్యాబ్ ను జిల్లా వ్యవసాయ సంచాలకులు చంద్ర నాయక్ పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక ల్యాబ్ నందు పనితీరు ఎలా ఉన్నది ప్రయోగశాల పరిస్థితులు ను ఆయన క్షుణ్ణంగా వాకబ్ చేశారు. ముఖ్యంగా రైతుల సమస్యలను ల్యాబ్ నందు క్షుణ్ణంగా పరిశీలించి వారికి అవసరమైన అందించాలని ఆయన ఆదేశించారు. ముఖ్యంగా రైల్వే కోడూరు పసిడి పంటలకు ప్రసిద్ధి చెందిందని ,ముఖ్యంగా ఆదర్శవంతమైన రైతులు అన్నిటికీ అందుబాటులో ఉండి రైతులను రాజులుగా చేయాలని ఆయన కోరారు. అదేవిధంగా మైసూరు వారి పల్లె నందు మామిడి తోటలోని పలు రకాల పంటల పనితీరును అడిగి తెలుసుకుని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రైల్వేకోడూరు వ్యవసాయ సహాయ సంచాలకులు కవిత, రైతులు తదితరులు పాల్గొన్నారు.




## సైలేజ్ దాణా తయారీలో మంచి ఆదాయం పొందుతున్న రైతులు

కడప బ్యూరో సూర్యవాస్తవం

పాడి రైతులు ఎక్కువగా పశువుల మేతపైన ఖర్చు చేస్తుంటారు. ఎందుకంటే పశు వులకు మేత సంవత్సరం పొడువునా దొరకడం కష్టమవొచ్చు, దీనికి మంచి ప్రత్యామ్నాయం సైలేజ్ గడ్డి తయారీ. మేతను నిల్వ చేసి అధిక పోషకాలు జోడించే ప్రక్రియే సైలేజ్. వర్షా కాలంలో, శీతాకాలంలో వచ్చి మేతలు ఎక్కువగా లభిస్తుంది. ఇలాంటి సమయంలో మేత వృధా చేయకుండా, పుష్కలంగా లభించే మేతను వివిధ పద్ధతులలో నిల్వ చేసుకుంటే వేసవిలో కరువు సమయంలో అక్కరకు వస్తుంది. మేతను రెండు పద్ధతుల్లో నిల్వ చేసుకోవచ్చు. వాటిలో ఒకటి పచ్చి మేతను ఎండు మేత గా మార్చి నిల్వ చేసుకోవడం, రెండవది పాతర గడ్డి దీనిని సైలేజ్ గడ్డి తయారీ అంటారు. వీటిలో రైతులకు సైలేజ్ గడ్డి తయారీ కొంత అనుకూలంగా ఉంటుంది. పచ్చి మేత పుష్కలంగా ఉన్నప్పుడు దాన్ని చిన్న ముక్కలుగా కత్తిరించి, గుంతలో వేసి, గాలి చొరబడకుండా కప్పి పెట్టి, పోషక విలువలు తగ్గకుండా కాపాడుకొని, అవసర సమయాల్లో పశువులకు మేపుకునే గ్రాసాన్ని సైలేజీ గడ్డి అంటారు.

జొన్న, మొక్కజొన్న, నేపియర్, గిన్నీ గడ్డి, సజ్జ వంటి ఎక్కువ పిండి పదార్థాలు కలిగి, సుమారుగా మాంసకృత్తులు కలిగిన పశుగ్రాసాలు అనువైనవి. అంతే కాదు గుర్రపుడెక్క చెక్కతట్టాకు, గుంతకల్లుడు ఆకు, చెట్టింటాకు లాంటి కలుపు మొక్కలను కూడా సైలేజీకి వాడవచ్చు. సైలేజీ గడ్డిలో ఎండు గడ్డిని కూడా 1:4 నిష్పత్తిలో వాడవచ్చు. ఇలాంటి పరిస్థితుల్లో ఒక టన్ను పశుగ్రాసానికి సుమారు 30 కిలోల మొలాసిస్ వాడితే మంచిది. సైలేజీ తయారీకి వాడే గుంతలు 3 రకాలు.. అపార్ట్మెంట్ పద్ధతి, గుంత కాల్వ పద్ధతి, బంకర్ పద్ధతి. రైతు తన అవసరాన్ని బట్టి సైలేజీని తయారు చేసుకోవచ్చు. సైలేజీ తయారీకి వాడే గుంత ముఖ్యంగా పశువుల సంఖ్య, నేల స్వభావం మీద ఆధారపడి ఉ ంటుంది. సైలేజ్ తయారీకి ఎంచుకున్న పరుగ్రాసాన్నివూతదశవరకు పెరగనివ్వాలి. తర్వాత పశు గ్రాసాన్ని కోసి పొలంలోనే ఎండ బెట్టాలి. తేమ బాగా తగ్గే వరకు లేత ఎండలో ఆరనివ్వాలి. ఎండ ఎక్కువగా ఉ న్నప్పుడు పశుగ్రాసాన్ని తిప్పుతూ ఉండాలి. గుంట అడుగు భాగాన, చుట్టూ, సిమెంట్ పూత పూయాలి లేదా కనీసం పాలిథిన్ షీట్ తో లేదా పొడి గడ్డితో కప్పాలి. దీనివల్ల మట్టి పెళ్లలు విరిగి సైలేజ్లో కలిసి పాడవ్వకుండా నివారించవచ్చు. ఎండిన మేతను చిన్న ముక్కలుగా కత్తిరించాలి. కత్తిరించిన మేతను పాతరలో నింపాలి. ఇలా నింపేటప్పుడు గాలి లేకుండా జాగ్రత్త తీసుకోవాలి ఉ దయపు వేళ ఈ పని ప్రారంభించటం మంచిది. గుంటలో పొరలు పొరలుగా మేత పేరుస్తూ, గాలి చేరకుండా అదుముతూ ఉండాలి. గాలి చేరితే మేత బూజు పట్టి ఎందుకంటేదీనికి తక్కువ స్థలం అవసరం. పశువులకు సైలేజ్లో ఆహారం ఇస్తే అది అధిక పాల ఉత్పత్తిని ఇస్తుంది అంతేకాదు ఆరోగ్యంగా ఉంటుంది. సైలేజ్ గడ్డిని ఒక్కొక్క



చెడిపోతుంది. సైలేజ్ చాలా పోషకమైనది. పశువులకు ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. ఎండుగడ్డిని నిల్వ చేయడం కంటే సైలేజ్నునిల్వ చేయడం చాలా సులభం, పశువుకు రోజుకు 20 కిలోలు ఇవ్వవచ్చు. పచ్చిమేత ఒక భాగం, ఎండు మేత ఒక భాగం కలిపి మేపుకుంటే మంచిది. పశువులు ఇష్టంగా తింటాయి.

## ఘనంగా తరిగొండ వెంగమాంబ వర్ధంతి

తిరుపతి సూర్య వాస్తవం ప్రతినిధి

శ్రీవారి పరమ భక్తురాలైన మాతృశ్రీ తరుగొండ వెంగమాంబ 207వ



వర్ధంతిని మంగళవారం రాయలసీమ రంగస్థలి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముత్యాల రెడ్డి పల్లి కూడలిలోని మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. తరిగొండ వెంగమాంబ శ్రీవారిని స్తుతిస్తూ రచించిన కీర్తనలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ రంగస్థలి చైర్మన్ గుండాల గోపినాథ్ రెడ్డి, గౌరవ సలహాదారు సింగంశెట్టి సుబ్బరామయ్య, సభ్యులు కొండే చెంగారెడ్డి, టి.సుబ్రహ్మణ్యం రెడ్డి, కేశవులు, పణిభూషణ రెడ్డి పాల్గొన్నారు.

## మండల మహిళా సమైక్య ఆధ్వర్యంలో హర ఘర్ తీరంగా కార్యక్రమం

బంగారుపాళ్యం సూర్య వాస్తవం న్యూస్ ఆగస్టు 13.

చిత్తూరు జిల్లా బంగారుపాలెం మండలంలో మంగళవారం మండల మహిళా సమైక్య ఆధ్వర్యంలో హర ఘర్ తీరంగా కార్యక్రమం ఏపీఎం



మీరాబాయి ఆధ్వర్యంలో నిర్వహించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ఈనెల 9వ తేదీ నుండి 15వ తేదీ వరకు హర ఘర్ తీరంగా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, మండల కార్యాలయం సమీపంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం మీరాబాయి మాట్లాడుతూ, ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకం రెపరెపలాడాలని, జాతీయవాదం పెంపొందించాలా ప్రతి ఒక్కరూ ముందడుగు వేయాలని ఆమె తెలిపారు. 78వ స్వతంత్ర దినోత్సవ సందర్భంగా, ఆగస్టు 15వ తేదీ గురువారం మండల మహిళా సమైక్య కార్యాలయం వద్దకు డ్వాక్రా గ్రూపు సభ్యులు ప్రతి ఒక్కరూ ఉదయం ఎనిమిది గంటలకల్లా పాల్గొనాలని ఆమె పిలుపునిచ్చారు. వందేమాతరం జై భారత్ మాతాకీ జై అంటూ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ హోరెత్తించే విధంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో వెలుగు సీసీలు, సంఘమిత్రలు, డ్వాక్రా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల హర్ ఘర్ తిరంగా బైక్ ర్యాలీ

కుప్పం ఆగస్టు 13 సూర్య వాస్తవం

77వ స్వాతంత్ర్య దినోత్సవ ముందస్తు వేడుకలలో భాగంగా కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులతో హర్ ఘర్ తిర%శీ%గా బైక్ ర్యాలీ ని మంగళవారం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె. లక్ష్మీ నారాయణ బైక్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. విద్యార్థులు, ప్రజలలో జాతీయ స్ఫూర్తిని నింపడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపాల్ వి.నారాయణ మూర్తి,



ఐ.క్యూ. ఎ.సి కో – ఆర్డినేటర్ ఎల్. బి.ప్రదీప్ కుమార్ ,అధ్యాపకులు డాక్టర్ చంద్రబాబు, డాక్టర్ రాజ్యలక్ష్మి ,శశికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శరవేగంగా కుప్పం పట్టణ పెద్ద కాలువలో పూడిక తీత పనులు

పనులను పర్యవేక్షించిన కమిషనర్, కౌన్సిలర్ లు

కుప్పం ఆగస్టు 12 సూర్య వాస్తవం

ప్రజారోగ్య పరిరక్షణే ధ్యేయంగా కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని 22 వార్డులోని హెచ్ పి రోడ్డులో డ్రైనేజీ వ్యవస్థను బాగు పరిచే కార్యక్రమం చేపట్టినట్లు కుప్పం మున్సిపాలిటీ కమీషనర్ మీ శ్రీనివాసులు తెలిపారు. కుప్పం పట్టణంలోని పెద్ద కాలువలో మురుగునీరు చేరి అస్తవ్యస్తంగా మారడంతో ప్రత్యామ్నాయ ఏర్పాట్లను చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ క్రమంలో పెద్ద కాలువ డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా అక్కడక్కడ పూడికతో పూడిపోవడంతో ప్రజల ఆరోగ్య దృష్ట్యా , ఇతర జ్వరాలు ప్రబలకుండా పెద్ద కాలువను శుభ్రపరిచే కార్యక్రమం స్థానిక కౌన్సిలర్ సురేష్ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వి.



శ్రీనివాస రావుతో పాటు టిడిపి మున్సిపల్ కౌన్సిలర్లు జిమ్ దాము, జాకీర్, సోమ శేఖర్, వేలు, సెల్వరాజ్ ఆ వార్డులో పర్యటించి అక్కడ జరుగుతున్న పనులను పర్యవేక్షించారు. ఈ క్రమంలో పెద్ద కాలువలో అక్కడక్కడ పేరుకుపోయిన పూడికను వెలికితీసే ఏర్పాటు చేశారు. డ్రైనేజీ వ్యవస్థను మెరుగు పరిచే విధానాన్ని కొనసాగిస్తున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా పెద్ద కాలువలో పూడిక తీయక పోవడంతో అక్కడ దుర్వాసన వెదజల్లుతోంది. దీంతో కుప్పం మున్సిపాలిటీ ప్రజలు అనారోగ్యానికి గురికాకుండా వారికి ఎటువంటి రోగాలు ప్రబలకుండా 22వవార్డు కౌన్సిలర్ సురేష్ ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశారు. ముఖ్యంగా పెద్ద కాలువలలో పారిశుద్ధ్య కార్యక్రమాలను నిర్వహించడంతో కుప్పం మున్సిపాలిటీ ప్రజలు సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్నారు. డ్రైనేజీల్లో మురుగు నిల్వలు, చెత్తా చెదారం తొలగించేందుకు చర్యలు చేపడుతున్నట్లు కమిషనర్ వి శ్రీనివాసరావు తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో పలుచోట్ల జరుగుతున్న పనులను ఆయన మంగళవారం పర్యవేక్షించారు. వర్షపు నీటి నిల్వ, మురుగు తొలగింపు చర్యలు వేగవంతంగా చేపడుతున్నట్లు కమిషనర్ స్పష్టం చేశారు. ప్రజలు తమ ఇంటి సమీపంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కమిషనర్ సూచించారు.

# మార్గదర్శకాల మేరకు ఎస్ఎస్ఆర్ 2025 చేపడతాం: జేసీ శుభం బన్సల్

తిరుపతి సూర్య వాస్తవం ప్రతినిధి

రాష్ట్రం లోని అన్ని జిల్లాల్లో ఫోటో ఎలెక్టోరల్ జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ 2025 కొరకు బిఎల్ఓ లు వారి పరిధిలోని ఇంటింటి గృహ పరిశీలనతో నిర్దేశిత గడువులోపు నాణ్యతగా చేపట్టాలని

రాష్ట్ర చీఫ్ ఎలెక్టోరల్ అధికారి వివేక్ యాదవ్ అన్ని జిల్లాల కలెక్టర్ల ను ఆదేశించారు. మంగళవారం వెలగమూడి సచివాలయం నుంచి అన్ని జిల్లా కలెక్టర్లతో ఎస్ఎస్ఆర్ -2025 పై, క్లెయిమ్స్, అబ్జెక్షన్స్ తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ మేరకు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టరేట్ నుండి జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, డి.ఆర్.ఓ పెంచల కిషోర్ పాల్గొన్నారు. సి.ఈ.ఓ మాట్లాడుతూ ఆగస్టు 20 నుండి బిఎల్ఓ లు గృహ సందర్శనతో ఓటర్ల జాబితా పరిశీలించి సదరు వివరాలను ధ్రువీకరించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్లు, ఈఆర్ఓ లు, ఎఈఆర్ఓ లకు సక్రమంగా షెడ్యూల్ మేరకు నాణ్యతగా జరిగేలా పర్యవేక్షించాలని ఆదేశించారు. ఫోటో ఎలెక్టోరల్ జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ -2025 లో భాగంగా మార్గదర్శకాల మేరకు పోలింగ్ స్టేషన్ల పునర్వ్యవస్తీకరణ, పునర్విభజన చేయాలన్నారు. ఎన్నికల జాబితా, ఎపిక్ లో ఏదైనా లోపాలను తొలగించాలని, చిత్ర నాణ్యత మెరుగుపరచడం పోలింగ్ స్టేషన్ల సరిహద్దుల ఖారారు వంటి ప్రాథమిక సవరణ కార్యచరణలు చేపట్టాలని తెలిపారు. ఇంటర్, డిగ్రీ, ఇంజనీరింగ్ కాలాజీలకు వెళ్లి విద్యార్థులకు ఫోటో ఎలెక్టోరల్ జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ 2025 గురించి అవగాహన కల్పించి, హెల్ప్ లైన్ యాప్ గురించి వివరించాలని తెలిపారు. అక్టోబర్ నెల 19వ తేదీ నుండి 28 అక్టోబర్ వరకు ఫార్మాట్ 1 నుండి 8 వరకు జనవరి ఒకటి 2025 నాటికి సంబంధించిన డ్రాఫ్ట్ ఎలెక్టోరల్ రోల్ తయారీ చేయాలని ఆదేశించారు. అలాగే ముసాయిదా ఓటరు జాబితా 29 అక్టోబర్ 2024 నాటికి ప్రచురించాల్సి ఉంటుందన్నారు. అలాగే క్లెయిమ్స్ అండ్ అబ్జెక్షన్స్ ఏవైనా ఉంటే వాటిని 29 అక్టోబర్ 2024 నుండి 28 నవంబర్ 2024 వరకు ఫైల్ చేయవచ్చునని తెలిపారు. షెడ్యూల్ మేరకు నిర్దేశించబడిన ఎస్ ఎస్ ఆర్ 2025 ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. ఆ మేరకు చర్యలు చేపడతామని జెసి సిఈఓ కు వివరించారు. ఈ సమావేశంలో ఎస్డిసి రామ్ మోహన్, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.




## 78వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహణ

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమాల నిర్వహణ

ప్రతి ఇంటి పై త్రివర్ణ పతాకం రెపరెప లాడాలి

పాఠశాల, కళాశాల స్థాయిలో కార్యక్రమాల నిర్వహణ

దేశ సమగ్రత, సమైక్యత, జాతీయవాదం తదితర అంశాలపై విద్యార్థులు అవగాహన పెంపొందించుకోవాలి

స్వాతంత్ర దినోత్సవ ప్రాముఖ్యత దాని స్ఫూర్తిని పెంపొందించేలా ఈనెల 15న స్వాతంత్ర దినోత్సవ నిర్వహణ

క్రీడాకారులను ప్రోత్సహించే దిశగా చర్యలు : జిల్లా కలెక్టర్

చిత్తూరు, సూర్య వాస్తవం న్యూస్ ఆగస్టు 13 :

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ఈ నెల 09 నుండి 15 వరకు హర ఘర్ తీరంగా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా






కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం చిత్తూరు పట్టణం లోని గాంధీ సర్కిల్ నుండి విద్యార్థులు, క్రీడాకారులతో ర్యాలీని జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ఈ నెల 09 నుండి 15 వరకు హర ఘర్ తీరంగా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఈ ర్యాలీ చిత్తూరు గాంధీ సర్కిల్ నుండి దర్గా సర్కిల్, ఎం ఎస్ ఆర్ సర్కిల్ మీదుగా పిసిఆర్ కాలేజీ వరకు కొనసాగుతుందన్నారుఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటి పై త్రివర్ణ పతాకం రెపరెప లాడాలని, విద్యార్థులలో దేశ సమగ్రత, సమైక్యతను కాపాడే లక్షణాలను, జాతీయవాదం పెంపొందించేలా, క్రీడాకారులను ప్రోత్సహించేలా కార్యక్రమ నిర్వహణ ఉంటుందన్నారు. ఈ నెల 14న పాఠశాలలు, కళాశాలలో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, 15న రాష్ట్ర వైద్య ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంత్రిచే చిత్తూరులో జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమం ఉంటుందని, దీని సంబంధించి జిల్లా యంత్రాంగం తరఫున అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారఈ ర్యాలీలో జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ బాలాజీ, జిల్లా యూత్ వెల్ఫేర్ ఆఫీసర్ ప్రదీప్ కుమార్ ఇతర సంబంధిత అధికారులు విద్యార్థిని విద్యార్థులలో స్పోర్ట్స్ మెన్ లు పాల్గొన్నారు.

# కార్మికుల ఆరోగ్యానికి భరోసా..

నగరపాలక కార్మికుల కళ్లకు చికిత్సలు .. కమిషనర్ డా.జె అరుణ ప్రత్యేక చొరవ

చిత్తూరు, సూర్య వాస్తవం న్యూస్ ఆగష్టు 13 :

నగరపాలక సంస్థ కార్మికుల సంపూర్ణ ఆరోగ్యానికి భరోసా కల్పించేందుకు నగర కమిషనర్ డా. జె అరుణ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. నిర్వహించిన నేత్ర పరీక్షల్లో 19 మందికి నేత్ర సంబందించిన సమస్యలు ఉన్నట్లు గుర్తించారు. వీరికి మంగళవారం చిత్తూరు ప్రభుత్వ బోధనా ఆసుపత్రి కంటి విభాగంలోని కంటి వైద్యుల చేత ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించారు.





నగరపాలక పరిధిలోని ఇంజనీరింగ్, ప్రజారోగ్య విభాగం పరిధిలోని కార్మికుల కోసం గత వారం ప్రత్యేక వైద్య శిబిరాలను నిర్వహించారు. ఇందులో భాగంగా కంటి సమస్యలతో బాధపడుతున్న కార్మికుల కళ్ళకు ప్రత్యేక చికిత్సలు చేయిస్తున్నారు. చిత్తూరు నగరపాలక సంస్థలో విధులు నిర్వహిస్తున్న ఇంజనీరింగ్, ప్రజారోగ్య విభాగం కార్మికులకు మంగళవారం చిత్తూరు ప్రభుత్వ బోధన ఆసుపత్రిలో ప్రత్యేక నేత్ర చికిత్సలు చేయించారు. కమిషనర్ డా. జె అరుణ ఆసుపత్రికి వెళ్లి వైద్య చికిత్సలు అందుతున్న తీరును స్వయంగా పరిశీలించారు. నగరపాలక పరిధిలోని కార్మికులకు ఆగస్టు 2, 3వ తేదీల్లో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఇందులో భాగంగా కార్మికులకు పలువురికి కంటి చూపునకు సంబంధించి కంటి శుక్లం శస్త్ర చికిత్సలు చేయాలని నిర్ణయించారు. సందర్భంగా కమిషనర్ కార్మికులతో మాట్లాడి భరోసా ఇచ్చారు. కంటి శస్త్ర చికిత్సలు చేయించుకోవాలని, ఇందుకు అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందిస్తామని ధైర్యం చెప్పారు. అనంతరం సంబంధిత వైద్యులు, అధికారులతో కమిషనర్ మాట్లాడారు. కార్మికులకు అవసరమైన అన్ని వైద్య సేవలు దగ్గరుండి అందించాలని, ఇందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో సహాయ కమిషనర్ రామకృష్ణుడు, ఎంహెచ్వో డా. అనిల్ కుమార్ నాయక్, శానిటరీ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

## ఘనంగా మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ వర్ధంతి

వెంగమాంబ రచనలతో ఆధ్యాత్మిక చైతన్యం : శతావధాని ఆముదాల మురళి

తిరుపతి సూర్య వాస్తవం ప్రతినిధి

శ్రీవారిపై అచంచలమైన భక్తి విశ్వాసాలు ప్రదర్శించిన మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ తన రచనలతో స్వామివారి వైభవాన్ని వ్యాప్తి చేశారని శతావధాని శ్రీఆముదాల మురళి అన్నారు. శ్వేత భవనంలో మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ 207వ వర్ధంతి ఉత్సవాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా





ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు తరిగొండ వెంగమాంబ సాహిత్యంపై సదస్సు ఆముదాల మురళి అధ్యక్షతన జరిగింది. అయన మాట్లాడుతూ తరిగొండ వెంగమాంబ ప్రాజెక్టు ద్వారా టీటీడీ వెంగమాంబ రచనలు వెలుగులోకి తీసుకొని వస్తున్నట్లు చెప్పారు. జూల కంటి బాలసుబ్రమణ్యం రచించిన తరిగొండ వెంగమాంబ జీవిత చరిత్రను పునర్ముద్రించి విద్యార్థులకు ఉచితంగా పంచుతున్నట్లు తెలిపారు. వెంగమాంబ రచించిన ద్విపద భాగవతంలోని చతుర్ధస్కంధాన్ని త్వరలోనే ప్రచురించనున్నట్లు ఆయన వివరించారు. శ్వేత ఇంచార్జ్ సంచాలకులు రాజగోపాల్ మాట్లాడుతూ తరిగొండ వెంగమాంబ జీవితం విద్యార్థులకు స్ఫూర్తిదాయకమన్నారు. నైతిక విలువలు పాటిస్తూ ధార్మిక జీవనం గడపాలని విద్యార్థులకు సందేశం ఇచ్చారు. అనంతరం కేరళ చిత్రకారిణి కృష్ణప్రియ చిత్రించిన తరిగొండ వెంగమాంబ చిత్రపటాన్ని రాజగోపాల్ ఆవిష్కరించి, చిత్రకారిణిని సన్మానించారు. ప్రముఖ పరిశోధకులు డాక్టర్ కేశవులు మాట్లాడుతూ, తరిగొండ వెంగమాంబ జీవితాన్ని, రచనను సమగ్రంగా పరిచయం చేశారు. ఎస్వీ విశ్వవిద్యాలయం ప్రాచ్య పరిశోధన సంస్థ అధ్యాపకులు డా.రాజశేఖర్ ఉపన్యసిస్తూ, మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ రచించిన తొమ్మిది యక్షగానాలను గురించి సమగ్రంగా వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, టీటీడీ అధికారులు పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రి పవన్ కు పిసి రాయలు సన్మానం

తిరుపతి సూర్య వాస్తవం ప్రతినిధి

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను కస్తూర్బా కేంద్ర ట్రస్టు చైర్మన్ డాక్టర్ పిసి రాయులు సన్మానించారు. శ్రీహరికోట పర్యటనలో భాగంగా రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు దిశా" గ్రామీణాభివృద్ధి, పంచాయతీ జ్, ఎయిరోపోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా, ఫుడ్



కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కేంద్ర మంత్రత్వ శాఖలలో సభ్యులు డాక్టర్ పి.సి.రాయులు ఘన స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు.

# ఇన్స్పైర్ మనక్ తో సైన్స్ ఆవిష్కరణలకు రాచబాట

జిల్లా సైన్స్ అధికారి ఆర్ వి రమణ .. ఇన్స్పైర్ మనక్ నామినేషన్ల స్వీకరణ పై ఉపాధ్యాయులకు శిక్షణా కార్యక్రమం

కుప్పం ఆగస్టు 13 సూర్యా వాస్తవం

విద్యార్థులలో సైన్స్ పట్ల ఉన్న అవగాహనను పెంచుతూ వారిలో ఉన్న సృజనాత్మకతను, నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు నిర్వహిస్తున్న ఇన్స్పైర్ మనక్ కార్యక్రమం కోసం నామినేషన్లు స్వీకరించనున్నారు. అందుకు శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న గైడ్ టీచర్లకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల మదిలో ఉన్న సమస్యలకు పరిష్కారం చూపడం, సమాజానికి మేలు చేసే ఆలోచనలకు రూపమివ్వడం, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికి



సంబంధించిన శిక్షణా కార్యక్రమం మంగళవారం కుప్పం మండలంలోని ఎంపీడీవో సమావేశ మందిరంలో నిర్వహించారు.

ఈ సమావేశంలో ప్రధానంగా ఉపాధ్యాయులు ఇన్స్పైర్ లో పాల్గొన్న విద్యార్థుల నుంచి నామినేషన్లను స్వీకరిస్తారు. ఈ నామినేషన్ల స్వీకరణ కోసం ఏర్పాటుచేసిన గైడ్ టీచర్లకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. 2024-25 విద్యా సంవత్సరంలో జరగనున్న ఇన్స్పైర్ మనక్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశాన్ని జిల్లా సైన్స్ అధికారి ఆర్.వి రమణ ఈ తీసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఈ ఆవిష్కరణలను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, ఈ కార్యక్రమం భవిష్యత్తు ఆవిష్కరణల వైపు విద్యార్థులను నడిపిస్తుందని చెప్పారు. వీటిని డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (డిఎస్ టి) మరియు నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ (ఎన్ఐఎఫ్) పర్యవేక్షిస్తుందన్నారు. ఈ శిక్షణా కార్యక్రమానికి అన్ని మేనేజ్మెంట్ల పాఠశాలల (ప్రభుత్వ, జిల్లా పరిషత్, ప్రాథమికోన్నత, రెసిడెన్షియల్, కస్తురిబా, మున్సిపల్, మోడల్ స్కూల్స్, ట్రైబల్ వెల్ఫేర్, ఎయిడెడ్ మరియు ప్రైవేట్) 160 మంది గైడ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు కుప్పం, గుడిపల్లి, శాంతిపురం, రామకుప్పం, వి.కోట మండలాల నుండి వచ్చిన గైడ్ ఉపాధ్యాయులకు ఈ శిక్షణ కార్యక్రమం పై జిల్లా సైన్స్ అధికారి ఆర్ వి రమణ అవగాహన కల్పించారు. జిల్లాలో



2024-25 ఇన్స్పైర్ నామినేషన్లను తప్పనిసరి చేయాలని ఆయన గైడ్ ఉపాధ్యాయులకు సూచించారు. 2024-25 వ సంవత్సరానికి ఇన్స్పైర్ మనక్ అవార్డులకు ఆన్లైన్ రిజిస్ట్రేషన్, ప్రాజెక్ట్ నామినేషన్లను పూర్తి చేయాలని కోరారు. జిల్లా విద్యాశాఖ అధికారి సి. దేవరాజు, డివైఈవో చంద్రశేఖర్ల ఆదేశాల మేరకు ప్రతి ఉన్నత పాఠశాల నుంచి 05 నామినేషన్లు, ప్రాథమికోన్నత పాఠశాల నుంచి 03 నామినేషన్లు సెప్టెంబర్ 15 వ తేదీలోపు ఇన్స్పైర్ మనక్ సైట్ లో గెట్ ఉపాధ్యాయులు అప్లోడ్ చేయాలని సూచించారు. ఐదు మండలాలలోని ఏ పాఠశాలకూ ఎలాంటి మినహాయింపు లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామం కలిగి ఉండాలని అన్నారు. ఆన్లైన్ ద్వారా ఇన్స్పైర్ మనకు నామినేషన్లను తెరిచి హెచ్ టిటిపిఎస్:/డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ. ఇన్స్పైర్ అవార్డ్స్-డిఎస్టి.జిఓవి.ఇన్/వెబ్సైట్ లో పాఠశాలల వివరాలను నమోదు చేయాలని సూచించారు. జిల్లాను అగ్రస్థానంలో నిలిపేందుకు ఉపాధ్యాయులు, హెచ్ఎంలు కృషి చేయాలని జిల్లా సైన్స్ ఆఫీసర్ ఆర్ వి రమణ తెలిపారు.

ఈ కార్యక్రమం లో జిల్లా సైన్స్ ఆఫీసర్ ఆర్ వి రమణ, కుప్పం మండల విద్యాశాఖాధికారి మహబూబ్ బాషా, ఎ. కేశవులు,ఏపి సిఓ ఎస్టి జిల్లా అకడమిక్ కోఆర్డినేటర్ వి.పురుషోత్తం, సి ఆర్ పి లు నందకుమార్, నారాయణప్ప, లలిత సుభాషిని, శ్రీధర్, మంజునాథ గుప్తా బావాజాన్, శశికుమార్, ఐదు మండలాల ఉన్నత ప్రాథమికోన్నత, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in



# గూగుల్‌ను అడిగితే నా గురించి చెబుతుంది

## మీడియా సమావేశంలో షారూఖ్ సరదా వ్యాఖ్యలు



బాలీవుడ్ హీరో షారుక్ ప్రపంచవ్యాప్తంగా అభిమానులను సొంతం చేసుకున్నారు. తాజాగా 77వ లోకార్నో ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రతిష్ఠాత్మకమైన పార్డో అల్లా కెరియరా అవార్డును అందుకొని అందరి దృష్టినీ ఆకర్షించారు. స్విట్జర్లాండ్ వేదికగా ఈ ఈవెంట్ జరిగింది. అక్కడి మీడియాతో మాట్లాడుతూ షారుక్ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం అందరినీ ఆకట్టుకుంటున్నాయి. 'నా గురించి తెలియక పోతే గూగుల్‌ను అడగండి. అది ఏం చెబుతుందో విని నన్ను ప్రశ్నలు అడగండి' అని షారుక్ సరదాగా అన్నారు. ఈ వ్యాఖ్యలపై గూగుల్ తన అధికారిక ఎక్స్ ఖాతాలో స్పందించింది. మీరు కింగ్ అనే అర్థం వచ్చేలా కిరీటం ఎమోజీని పోస్ట్ చేసి షారుక్‌ను ట్యాగ్ చేసింది. దీనిపై అభిమానులు ఆసక్తికర కామెంట్స్ చేస్తున్నారు. 'సినీ పరిశ్రమకు మీరు కింగ్' అని ఓ నెటిజన్ కామెంట్ చేయగా.. 'మీరు కింగ్ అని గూగుల్‌కు కూడా తెలుసు' అని మరో అభిమాని అన్నారు. ఈ ఈవెంట్‌లో షారుక్ మాట్లాడుతూ.. దక్షిణాది చిత్రపరిశ్రమపై ప్రశంసలు కురిపించారు. 'సౌత్ ఇండస్ట్రీలో ప్రతిభావంతులైన వారున్నారు. గొప్ప కథలను తెరకెక్కిస్తున్నారు. భారతీయ సినీ రంగంలో గొప్ప సూపర్ స్టార్‌లు చాలా మంది సౌత్ నుంచి వచ్చిన వారే. అక్కడి వారితో కలిసి నేను పనిచేశాను. ఎక్కువ మంది దర్శకులతో కలిసి వర్క్ చేయాలని ఆసక్తిగా ఉన్నాను. ఎందుకంటే సౌత్ ఇండస్ట్రీ ఎప్పుడూ ప్రత్యేకమే. మణిరత్నం దర్శకత్వంలో 'దిల్‌సే'లో నటించాను. ఇంతకు మించి నాకు ఇంకేం కావాలి. 'బాహుబలి', 'ఆర్ఆర్ఆర్', 'జవాన్' వంటి చిత్రాలు ఇండియన్ సినిమాను మరో స్థాయికి తీసుకెళ్లాయి. భారీ బడ్జెట్ చిత్రాలను రూపొందించడంలోనూ దక్షిణాది పరిశ్రమ ముందుంటుంది' అని చెప్పారు.

చిత్ర పరిశ్రమకు ఆయనందించిన సేవలకుగాను షారుక్ పార్డో అల్లా కెరియరా అవార్డును అందుకున్నారు. ఇలాంటి గౌరవాన్ని పొంది చరిత్ర సృష్టించిన మొదటి భారతీయ నటుడిగా షారుక్ ఖాన్ నిలిచారు. సినిమాల విషయానికొస్తే.. సుజోయ్ ఘోష్ దర్శకత్వంలో షారుక్ 'కింగ్'లో నటించనున్నారు.

# రిలీజ్‌కు రెడీ అవుతున్న సరిపోదా శనివారం

టాలీవుడ్ న్యాచురల్ స్టార్ నానినటిస్తోన్న తాజా చిత్రం 'సరిపోదా శనివారం' వివేక్ ఆత్రేయ దర్శకత్వం వహిస్తున్నాడు. గ్యాంగ్‌లీడర్ ఫేం ప్రియాంక అరుళ్ మోహన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ చిత్రాన్ని ఆగస్టు 29న విడుదల చేస్తున్నారు. కాగా విడుదల తేదీ దగ్గర పడుతున్న నేపథ్యంలో మేకర్స్ ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించనున్నారు. కాగా ట్రైలర్ టైంను గుర్తు చేస్తూ నాని హంగామా షురూ అంటూ డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ ఎక్స్‌లో నయా లుక్ ఒకటి షేర్ చేసింది. ఈ లుక్ చూసిన అభిమానులు ట్రైలర్ ఎప్పుడెప్పుడొస్తుందా..? అని తెగ ఎదురుచూస్తున్నారు. ప్రమోషన్స్‌లో భాగంగా ఆఫీసులో నాని.. డ్యూటీ లో ప్రియాంకా మోహన్ చాట్‌లో ఉన్న స్టిల్స్ షేర్ చేశారని తెలిసిందే.. యూనిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతోన్న ఈ మూవీలో ఎస్‌జే సూర్య కీలక పాత్ర పోషిస్తున్నాడు. జేక్స్ బిజోయ్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై వస్తోన్న ఈ మూవీ ఇతర భాషల్లో ఻ూబీసాజీబ ఻ూజీబిబీసటజా టైటిల్‌తో రిలీజ్ కానుంది.






# ఓటిటిలోకి త్వరలోనే కల్కి 2898 ఏడీ'

ప్రభాస్ కథానాయకుడిగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'కల్కి 2898 ఏడీ' బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచిన ఈ చిత్రం ఓటీటీలోకి ఎప్పుడు వస్తుందా అని ప్రభాస్ అభిమానులతో పాటు సినీ ప్రియులంతా ఎదురుచూస్తున్నారు. తాజాగా దీనికి సంబంధించిన ఓ వార్త జోష్ నింపుతోంది.

ఆగస్టు 23 నుంచి ఈ చిత్రం అమెజాన్ ప్రైమ్ వేదికగా ప్రసారం కానున్నట్లు తెలుస్తోంది. దీని హిందీ వెర్షన్ మాత్రం అదే తేదీ నుంచి నెట్‌ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్ కానుందనే వార్తలు వైరల్ అవుతున్నాయి. దీనిపై అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. కురుక్షేత్రం తర్వాత ఆరు వేల ఏళ్లకు మొదలయ్యే కథ ఇది. భూమిపై తొలి నగరంగా పురాణాలు చెబుతున్న కాశీ, అప్పటికి చివరి నగరంగా మిగిలి ఉంటుంది. భూమిపై ఉన్న అన్ని వనరులను పీల్చేసి స్వర్గంలాంటి కాంప్లెక్స్‌ని నిర్మించి పాలిస్తుంటాడు సుప్రీం యాస్కిన్ (కమల్‌హాసన్). కాశీలో బౌంటీ ఫైటర్ అయిన భైరవ (ప్రభాస్) యూనిట్స్‌ని సంపాదించి కాంప్లెక్స్‌కి వెళ్లి అక్కడ స్థిరపడిపోవాలనే ప్రయత్నాల్లో ఉంటాడు. సుప్రీం యాస్కిన్ తలపెట్టిన ప్రాజెక్ట్ కె కోసం, కాంప్లెక్స్ సైన్యం కాశీకి వచ్చి గర్భం దాల్చే అవకాశాలున్న అమ్మాయిల్ని కొనుగోలు చేసుకుని వెళుతూ ఉంటుంది. అలా ఎంతోమంది అమ్మాయిల్ని ప్రాజెక్ట్-కె కోసం గర్భవతుల్ని చేసి, వారి నుంచి సీరమ్ సేకరిస్తూ ప్రయోగాలు చేపడుతుంటారు. అలా సుమతి (దీపికా పదుకొణె) కాంప్లెక్స్‌లో చిక్కుకుపోయి గర్భం దాలుస్తుంది. మరోవైపు రేపటి కోసం అంటూ శంబల ప్రజలు ఎన్నో త్యాగాలు చేస్తూ ఓ తల్లి కోసం ఎదురు చూస్తుంటారు. ఆ తల్లి సుమతి అని నమ్ముతారు. మరి ఆమెని కాంప్లెక్స్ ప్రయోగాల నుంచి ఎవరు కాపాడారు? చిరంజీవి అయిన అశ్వత్థామకీ, భైరవకీ సంబంధం ఏమిటి?సుప్రీం యాస్కిన్ ప్రాజెక్ట్ - కె లక్ష్యమేమిటి?అన్నది తెలియాలంటే సినిమా చూడాల్సిందే!

# రాజమౌళి అంకిత భావం అందరికీ స్ఫూర్తి

దర్శకధీరుడు రాజమౌళిపై ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ 'మోడ్రన్ మాస్టర్స్' పేరుతో డాక్యుమెంటరీ రూపొందించిన సంగతి తెలిసిందే. ఇటీవలే అందుబాటులోకి వచ్చిన ఈ డాక్యుమెంటరీ మంచి ప్రేక్షకాదరణను సొంతం చేసుకుంది. ఇప్పటికే దీనిపై పలువురు ప్రముఖులు వారి అభిప్రాయాలను తెలియజేస్తూ పోస్ట్ పెట్టారు. తాజాగా రామ్ చరణ్ ఈ డాక్యుమెంటరీ పై ఇన్‌స్టాలో పోస్ట్ పెట్టారు. 'రాజమౌళికి సినిమాలపై, కథలపై ఉన్న అంకితభావం ఎంతో మందిలో స్ఫూర్తి నింపుతుంటుంది. ఈ 'మోడ్రన్ మాస్టర్స్' డాక్యుమెంటరీ ఆయన ఉజ్వల కెరీర్‌కు మనమిచ్చే సరైన గౌరవం' అని పేర్కొన్నారు. ఈ డాక్యుమెంటరీలో రాజమౌళి గురించి రామ్ చరణ్ మాట్లాడారు. ఆయన దర్శకత్వంలో 'మగధీర', 'ఆర్ఆర్ఆర్'లలో నటించడంపై తన అనుభవాలను పంచుకున్నారు. సినిమాలంటే రాజమౌళికి ఎంతో గౌరవమన్నారు. రాఘవ్ కన్నా దర్శకత్వం వహించిన ఈ డాక్యుమెంటరీ 'నెట్‌ఫ్లిక్స్'వేదికగా ఆగస్టు 2నుంచి అందుబాటులోకి వచ్చింది. పలువురు హాలీవుడ్ దర్శకులు, సినీ ప్రముఖులు రాజమౌళిపై వారి అభిప్రాయాలను తెలియజేశారు.

Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in



# భవిష్యత్తులో ఒలింపిక్స్‌లో మరిన్ని పతకాలు సాధించాలి

పారిస్ ఒలింపిక్స్ 2024లో దేశ పతాకధారిగా నిలవడం గర్వించదగ్గ విషయమని పిస్టల్ షూటర్ మను భాకర్ అన్నారు. పారిస్‌లో రెండు పతకాలు సాధించిన భారత పిస్టల్ షూటర్ మను భాకర్ ఒలింపిక్స్‌లో మరిన్ని పతకాలపై కన్నేసింది. పతకాలు సాధించేందుకు తాను ఎంతో కష్టపడ్డానని చెప్పారు. భవిష్యత్తులో తాను ఒకే ఒలింపిక్స్‌లో రెండు కంటే ఎక్కువ పతకాలు సాధించగలిగితే అది గొప్ప అని పేర్కొన్నారు. కష్టపడి పనిచేస్తే.. భవిష్యత్తులో మరింత మెరుగైన ప్రదర్శన చూపించగలం.. తద్వారా భవిష్యత్తులో భారత్‌కు మరిన్ని ఒలింపిక్ పతకాలు సాధించాలని కోరుకుంటున్నానని మను భాకర్ చెప్పారు. 22 ఏళ్ల మను ఒకే ఒలింపిక్స్‌లో రెండు పతకాలు సాధించిన తొలి భారతీయురాలిగా నిలిచింది. ఆమె మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ వ్యక్తిగత.. మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లలో సరబ్‌జోత్ సింగ్‌తో కలిసి కాంస్య పతకాలను సాధించింది. ఆమె 25 మీటర్ల పిస్టల్‌లో స్వల్ప తేడాతో కాంస్యం గెలుచుకోలేకపోయింది. కాగా.. పారిస్ ఒలింపిక్స్ ముగింపు వేడుకలో వెటరన్ హాకీ గోల్ కీపర్ పిఆర్ శ్రీజేష్‌తో కలిసి



మను భారతదేశ పతాకధారిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మను భాకర్ మాట్లాడుతూ.. “ఇది జీవితంలో ఒకసారి జరిగే అనుభవం” అని చెప్పింది. దీనిని తాను ఎప్పటికీ గుర్తుంచుకుంటానని తెలిపింది. శ్రీజేష్ భయ్యాతో తనకు చాలా మంచి అనుబంధం ఉందని.. ఆయన తనకు చిన్నప్పటి నుంచి తెలుసని చెప్పారు.. అతను చాలా స్నేహపూర్వకంగా, సహాయకారిగా.. మర్యాదగా ఉంటాడని పేర్కొంది. అలాగే పారిస్ ఒలింపిక్స్ ముగింపు కార్యక్రమంలో శ్రీజేష్ తనకు మంచి సపోర్ట్ అందించాడని చెప్పుకొచ్చింది. ఇదిలా ఉంటే.. మను భాకర్ మూడు నెలల విరామం తీసుకోవాలని నిర్ణయించుకుంది. దీంతో ఆమె అక్టోబర్‌లో జరగనున్న ప్రపంచకప్‌కు దూరంగా ఉంటుంది. ఆమె కోచ్ జస్పాల్ రాణా మాట్లాడుతూ.. ఆమె మూడు నెలల విరామం తీసుకుంటున్నందున అక్టోబర్‌లో జరిగే ప్రపంచకప్‌లో ఆడే అవకాశం లేదన్నారు. ఆమె చాలా కాలంగా కష్టపడుతోంది కాబట్టి ఇది సాధారణ విరామం అని అన్నారు. కాగా.. అక్టోబర్ 13 నుంచి 18 వరకు ఢిల్లీలో షూటింగ్ ప్రపంచకప్ జరగనుంది. అయితే.. 2026లో జరిగే ఆసియా క్రీడలు, కామన్వెల్త్ గేమ్స్‌లో పాల్గొంటుందని జస్పాల్ తెలిపారు.

# 20 బంతుల్లో 5 వికెట్లు..



ఇంగ్లండ్‌లో జరిగిన హండ్రెడ్ లీగ్‌లో న్యూజిలాండ్ పేసర్ టిమ్ సౌథీ మెరుపు దాడితో అందరి దృష్టిని ఆకర్షించాడు. బర్మింగ్‌హామ్‌లోని ఎడ్జ్‌బాస్టన్ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో బర్మింగ్‌హామ్ ఫీనిక్స్, ట్రెంట్ రాకెట్స్ తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ట్రెంట్ రాకెట్స్ జట్టు టిమ్ సౌథీ ధాటికి తడబడింది. డేంజరస్ బౌలింగ్‌తో దాడి చేసిన టిమ్ సౌథీ కేవలం 20 బంతుల్లో 13 డాట్ బాల్స్ వేశాడు. 12 పరుగులు మాత్రమే ఇచ్చి 5 వికెట్లు కూడా తీశాడు. సౌథీ గట్టి ధాటికి ట్రెంట్ రాకెట్స్ జట్టు 100 బంతుల్లో 118 పరుగులు చేసింది. 119 పరుగుల సులువైన లక్ష్యంతో బరిలోకి దిగిన బర్మింగ్‌హామ్ ఫీనిక్స్ తరపున ఓపెనర్ బెన్ డకెట్ 30 పరుగులు చేయగా, లియామ్ లివింగ్‌స్టోన్ 30 పరుగులతో అజేయంగా నిలిచాడు. జాకబ్ బెతెల్ 93 బంతుల్లో అజేయంగా 38 పరుగులు చేసి జట్టును విజయతీరాలకు చేర్చాడు. దీంతో బర్మింగ్‌హామ్ జట్టు 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ ఓటమితో ట్రెంట్ రాకెట్స్ జట్టు హండ్రెడ్ లీగ్ నుంచి నిష్క్రమించింది. ఇప్పటి వరకు ట్రెంట్ రాకెట్ 7 మ్యాచ్‌లు ఆడగా 3 మ్యాచ్‌లు గెలిచి 4 మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. దీని ద్వారా, 2024 హండ్రెడ్ లీగ్ నాకౌట్ దశకు చేరుకోవడంలో విఫలమైంది.

ఇరు జట్లు:

ట్రెంట్ రాకెట్స్ (ప్లేయింగ్ %శ×%): టామ్ బాంటన్ (కీపర్), అలెక్స్ హేల్స్, జో రూట్, టామ్ అల్సోప్, రోవ్‌మన్ పావెల్, ఇమాద్ వాసిమ్, లూయిస్ గ్రెగొరీ(కెప్టెన్), క్రిస్ గ్రీన్, జాన్ టర్నర్, ల్యూక్ వుడ్, సామ్ కుక్.

బర్మింగ్‌హామ్ ఫీనిక్స్ (ప్లేయింగ్ %శ×%): బెన్ డకెట్, మోయిన్ అలీ(కెప్టెన్), జామీ స్మిత్(కీపర్), లియామ్ లివింగ్‌స్టోన్, డాన్ మౌస్లీ, జాకబ్ బెథెల్, బెన్నీ హోవెల్, సీన్ అబాట్, ఆడమ్ మిల్నే, టిమ్ సౌతీ, క్రిస్ వుడ్.

# పారాలింపిక్స్ ముందు భారత్‌కు షాక్..

**స్వర్ణ పతక విజేతపై 18 నెలల నిషేధం!**

2024 పారిస్ పారాలింపిక్స్‌కు ముందు భారత్‌కు భారీ షాక్ తగిలింది. టోక్యో పారా ఒలింపిక్స్ స్వర్ణ పతక విజేత, భారత బ్యాడ్మింటన్ క్రీడాకారుడు ప్రమోద్ భగత్‌పై సస్పెన్షన్ వేటు పడింది. డోపింగ్ నిరోధక నిబంధనలను ఉల్లంఘించినందుకు 18 నెలల పాటు సస్పెన్షన్ విధిస్తున్నట్లు బ్యాడ్మింటన్ వరల్డ్ ఫెడరేషన్ (బీడబ్ల్యూఎఫ్) ప్రకటించింది. దీంతో 2024 పారిస్ పారాలింపిక్స్‌కు ప్రమోద్ దూరం కానున్నాడు. టోక్యో పారాలింపిక్స్ పురుషుల సింగిల్స్ ఎస్‌ఎల్3 కేటగిరీలో ప్రమోద్ గోల్డ్ మెడల్ గెలిచాడు. 'బ్యాడ్మింటన్ ప్లేయర్ ప్రమోద్ భగత్‌ను 12 నెలల వ్యవధిలో మూడుసార్లు డోపింగ్ పరీక్షకు హాజరుకావాలని కోరాం. ఒక్కసారి కూడా అతడు హాజరుకాలేదు. తాను రాలేకపోవడానికి గల కారణాలను వెల్లడించడంలో విఫలమయ్యాడు. నిబంధనలు ఉల్లంఘించినందుకు కోర్ట్ ఆఫ్ ఆర్బిట్రేషన్ ఆఫ్ స్పోర్ట్ (కాస్) డోపింగ్ నిరోధక విభాగం ఈ ఏడాది మార్చి 1 ప్రమోద్‌ను స్పెండ్ చేసింది.

# కోహ్లీ రూ. 30 కోట్లకు పైగా అమ్ముడుపోతాడు

## వేలం నిర్వాహకుడు హ్యూ ఎడ్మీడెస్ కీలక వ్యాఖ్యలు

ఇండియన్ ప్రీమియర్ లీగ్ లో చాలాసార్లు వేలం నిర్వహించిన ప్రముఖ వేలం నిర్వాహకుడు హ్యూ ఎడ్మీడెస్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఐపీఎల్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు రపున ఆడుతున్న విరాట్ కోహ్లీ 2025 ఐపీఎల్ వేలంలోకి వస్తే..



అతను ఈజీగా 30 కోట్ల రూపాయలకు పైగా పొందగలడని హ్యూ ఎడ్మీడెస్ చెప్పారు. కాగా.. విరాట్ కోహ్లీ తన కెరీర్ ప్రారంభం నుండి ఐపీఎల్‌లో ఆర్సీబీ తరపున ఆడుతున్నాడు. ఆ జట్టు కూడా అతనిని ప్రతీసారి రిటైన్ చేసుకుంటుంది. కాగా.. విరాట్ కోహ్లీ ఇప్పటి వరకు వేలంలో పాల్గొనలేదు. ఐపీఎల్ 2008లో కూడా అతన్ని %ఖ%19 డ్రాఫ్ట్ నుండి ఆర్సీబీ సొంతం చేసుకుంది. అప్పటి నుండి.. అతను ఆర్సీబీ తరుఫునే ఆడుతున్నాడు. ఫ్రాంచైజీ కూడా అతనిని వదిలిపెట్టడం లేదు. అయితే.. 17 సీజన్లలో ఆ జట్టు ఒక్క టైటిల్ కూడా సాధించలేకపోయింది. కానీ ఇప్పటికీ జట్టు విరాట్ కోహ్లీపై నమ్మకం ఉంచుకుంది. ఇప్పటివరకూ ఆర్సీబీ ఇతర ప్లేయర్లను వదిలేసినా.. విరాట్‌ను అస్సలు వదిలిపెట్టలేదు. ఐపీఎల్ 2025 మెగా వేలానికి ముందు కూడా ఆర్సీబీ విరాట్‌ను రిటైన్ చేస్తుంది. క్రిక్‌బ్లాగ్‌కి చెందిన అరవింద్ కృష్ణన్‌తో హ్యూ ఎడ్మీడెస్ మాట్లాడుతూ.. విరాట్ కోహ్లీ వేలంలోకి వస్తే అతను రూ. 30 కోట్లకు పైగా పొందగలడని చెప్పారు. 'విరాట్ కోహ్లీని వేలంలో ఉంచడం అతిపెద్ద గౌరవంగా భావిస్తున్నాని.. ధరను బట్టి చూస్తే రూ. 30 కోట్లకు పైగా పలుకుతాడని భావిస్తున్నాను'. అని అన్నారు. ప్రస్తుతం ఐపీఎల్ చరిత్రలో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా విరాట్ కోహ్లీ నిలిచాడు. లీగ్ చరిత్రలో 8000 పరుగులు చేసిన తొలి బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు. ఈ కుడిచేతి వాటం బ్యాట్స్‌మన్ 38.67 స్ట్రైక్ రేట్‌తో 132 పరుగులతో 8004 పరుగులు చేశాడు. టోర్నీ చరిత్రలో విరాట్ 7 సెంచరీలు, 55 హాఫ్ సెంచరీలు సాధించాడు.

# లెజెండరీ క్రికెటర్‌ది సహజ మరణం కాదు..

ఇంగ్లండ్ లెజెండరీ క్రికెటర్ గ్రాహం థోర్ప్ ఇటీవల కన్నుమూసిన విషయం తెలిసిందే. ఆగస్టు 5న అనారోగ్య సమస్యలతో థోర్ప్ చనిపోయారని ఇంగ్లండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డు (ఈసీబీ) పేర్కొంది. అయితే థోర్ప్ అనారోగ్య కారణాలతో మరణించలేదని, ఆత్మహత్య చేసుకున్నారని ఆయన సతీమణి అమండా తాజాగా చెప్పారు. అనారోగ్య సమస్యలు తన కుటుంబానికి ఇబ్బందిగా మారాయని భావించి బలవన్మరణానికి పాల్పడ్డారని వెల్లడించారు. గత శనివారం ఫర్న్‌హామ్ క్రికెట్ క్లబ్, చిప్‌స్టెడ్ క్రికెట్ క్లబ్ మధ్య మ్యాచ్ ప్రారంభానికి ముందు గ్రాహం థోర్ప్ జ్ఞాపకార్థం ఓ వేడుక నిర్వహించారు. ఈ వేడుకకి థోర్ప్ భార్య అమండా.. కుమార్తెలు కిట్టి, ఎమ్మా హాజరయ్యారు. ఈ సందర్భంగా అమండా మాట్లాడుతూ%శ% 'గత రెండేళ్లుగా థోర్ప్ తీవ్ర మానసిక సమస్యలతో బాధపడ్డారు. మే 2022లో ఆత్మహత్యకు ప్రయత్నించారు. దాంతో ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లో చాలా రోజులు ఉండాల్సి వచ్చింది. తాను ఎంతగానో ప్రేమించే భార్య, కూతుళ్లు ఉన్నప్పటికీ ఆయన కోలుకోలేకపోయారు. తన భార్య, పిల్లలు సుఖంగా ఉండాలని ఆత్మహత్య చేసుకున్నారు. చాలా బాధగా ఉంది' అని చెప్పారు. గ్రాహం థోర్ప్ 1993 నుంచి 2005 మధ్య ఇంగ్లండ్ తరపున 100 టెస్టులు, 82 వన్డేలు ఆడారు. టెస్టుల్లో 6744 రన్స్ చేశారు. ఇందులో 16 సెంచరీలు ఉండగా.. అత్యధిక వ్యక్తిగత స్కోర్ 200 నాటౌట్. వన్డేల్లో 2380 పరుగులు బాదారు. ఎడమచేతి వాటం బ్యాటర్ అయిన థోర్ప్ ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో 341 మ్యాచ్‌ల్లో 21937 పరుగులు చేశారు. సర్రేతో ఆయన 17 ఏళ్ల కెరీర్‌ను కొనసాగించారు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG,ON BEHALF OF IRS PUBLICATIONS.13-2-819-2 RAMBOW RESIDENCE,RTC BUS STAND ROAD. SRINIVASA NAGAR ANANTAPUR,ANDHRA PRADESH-515001. GSTIN:37AAJF15233N1ZY.TEL:7672042522.VIJ
ADDRESS:SHEETAL APARTMENT,TF2 DR NO:39-2-15/IE VIJAYAWADA-10.CHIEF EDITOR MD. SHAFEE AHAMED, MOB NO:9948461699.-EDITOR-M.IRSHAD BAIG.CELL: 918500425222 (FOUNDER- N.ARIF ALI).